# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030, 27624031

# దెబోరాస్వరం

సంపుటి : 9 సంచిక : 3 మే - జూన్ 2016 విడి ప్రతి వెల రూ. 5/-


## 10. చింత



జాయ్ చెరియన్

సంపాదకురాలి కలము నుండి...

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో శుభములు.

చింతించడము పాపముతో సమానము. చింతించవద్దనేది దేవుని ఆజ్ఞ. నీవు దానిని అతిక్రమిస్తే ఆజ్ఞాతిక్రమము, అది పాపమవు తుంది. చింత అనేది చెట్టుకు చెదలు వంటిది. చెదలు పట్టినప్పుడు పైకి బాగానే కనబడుతుంది. కాని ఏదో ఒక రోజున చెట్టు కుప్పకూలుతుంది. చెట్టుయొక్క వేరునంతా చెదలు తినేస్తాయి. అలాగే చింత అనేది నీ దేహమును చెరుపుతుంది. పైకి బాగానే ఉంటావు గాని లోపల నీ శరీర అవయవములు పాడైపోతాయి. అనారోగ్యత అసమాధానము కలుగజేస్తుంది. నీకు దేవునితో ఉన్న బంధమును తెంచివేస్తుంది. చింతిస్తు ఉంటే నెమ్మది సమాధానము కోల్పోయి క్రుంగి కృశించి పోతావు. అందుకే నీ హృదయములోనుండి **చింత** అనే పాపము తొలగించుకోవాలి.

**"నీ హృదయములోనుండి వ్యాకులమును తొలగించుకొనుము, నీ దేహమును చెరుపుదాని తొలగించుకొనుము."** - ప్రసంగి 11:10

నీ హృదయములోనుండి వ్యాకులమును తొలగించుకోవాలి. దేహము దేవుని ఆలయము. పరిశుద్ధాత్మకు నిలయము. అందుకే నీ దేహమును పాడుచేసే చింత, వ్యాకులము, భయము అనుమానములన్నిటిని తొలగించుకొని దేవునియందు ప్రగాఢమైన విశ్వాసము నమ్మకము కలిగి యుండాలి. నీ భారము ఆయనమీద వేయాలి. ఆయనే నీకు విశ్రాంతి కలుగజేస్తాడు.

**"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును."** - మత్తయి 11:28

యేసు ప్రభువు శరీరధారిగా లోకములో ఉన్నప్పుడు శిష్యులతో **'మీరు దేనిని గూర్చి చింతింపకుడి'** అని అనేక పర్యాయములు బోధించినట్లు సువార్తలలో చూడగలము.

**"అందువలన నేను మీతో చెప్పునదేమనగా - ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారముకంటె ప్రాణమును, వస్త్రముకంటె దేహమును గొప్పవి కావా? ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు; అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటికంటె బహు శ్రేష్ఠులు కారా? మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు? వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అడవిపువ్వులు ఏలాగు నెదుగుచున్నవో ఆలోచించుడి. అవి కష్టపడవు, ఒడకవు అయినను తన సమస్త వైభవముతో కూడిన సొలొమోను సహితము వీటిలో నొకదానివలెనైనను అలంకరింపబడలేదు. నేడుండి రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించినయెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయును గదా. కాబట్టి ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. రేపటినిగూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులనుగూర్చి చింతించును; ఏనాటికీడు ఆనాటికి చాలును."** - మత్తయి 6:25-34

ఏమి తిందుమో అని మీ ప్రాణమును గూర్చి గాని, ఏమి ధరించు కొందుమో అని మీ దేహమును గూర్చి గాని చింతించవద్దు అంటున్నాడు. ఆహారముకంటె ప్రాణము, వస్త్రముకంటె దేహము గొప్పవని తెలిసికోవాలి. ఆకాశపక్షులను పోషించే దేవుడు అరచు పిల్లకాకులకు ఆహారము సిద్ధపరచే దేవుడు; నేడుండి రేపు పొయ్యిలో వేయబడే అడవి గడ్డిని అలంకరించిన దేవుడు నిశ్చయముగా మనకు కావలసిన ఈవులన్నిటిని అనుగ్రహిస్తాడు. ఆయన మనలను తన రూపములో సృజించుకొని మనము నశించ కుండునట్లు సిలువలో తన ప్రాణమునే పెట్టాడు. ఈ లోక అవసరతలు తీర్చడా? మీకేమి కావాలో దేవునికి తెలుసు. అన్యజనులు వీటన్నిటి విషయం విచారిస్తారు. చింతించేవారిని అల్ప విశ్వాసులని సంబోధిస్తున్నాడు. చింతించి నీవేమి చేయగలవు? నీ యెత్తు మూరడెక్కువ చేయగలవా? చింతించి నీ సమస్యలలోనుండి విడుదల పొందగలవా? సజీవుడైన దేవునియందు విశ్వాసముంచాలి. నీతిమంతులు విశ్వాసము

మూలముగా బ్రతుకుతారు. నీవు ఉదయముననే లేచి దేవుని వెదకాలి. ఆయన సన్నిధిలో సమయము గడపాలి. ప్రార్థించి దేవుని సహాయం కోరాలి. మన ఊటలన్నియు ఆయన యందే ఉన్నవి కనుక ఆయన ఊటలలోనుండి సమస్తమును అనుగ్రహిస్తాడు. దేవుని నీతిని రాజ్యమును వెదికితే మీకు కావలసినవన్ని ఆయన తప్పక అనుగ్రహిస్తాడు. చాలా మంది రేపటి గురించి చింతిస్తుంటారు. ఎప్పుడూ కలవరముతో నిండియుంటారు. రేపేమి అవుతుందో? పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో? పిల్లలు వివాహములై వెళ్ళిపోతే ముసలితనములో మమ్మును ఎవరు చూస్తారు? అంటూ చింతిస్తారు. చింతించి నీవేమీ సాధించలేవు. ఈ దినము నీకనుగ్రహింప బడిందంటే అది కేవలము దేవుని కృపయే. ఇది యెహోవా ఏర్పాటు చేసిన దినమని దానియందు ఆనందించాలి. ఈ రోజు నీది. రేపు నీ వశములో లేదు. ఏనాటికీడు ఆ నాటికి చాలును. రేపేమి సంభవిస్తుందో నీకు తెలియదు. అందుకే రేపటిని గూర్చి చింతించకు.

నీవు చింతించుటద్వారా నిన్ను విడిపించుటకు దేవునికి శక్తి లేదని ఇతరులకు సాక్ష్యమిస్తున్నావు. నిన్ను చూసేవారు దేవుని చూడగలగాలి. నీ ద్వారా దేవుని నామము మహిమపరచబడాలి. నీవు ఎప్పుడూ చింతిస్తూ దేవుని శక్తిని అనుమానిస్తుంటే ఇతరులకు దేవునిపై ఉన్న విశ్వాసము చెదిరిపోతుంది. అందుకే చింతించకూడదు. ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు. గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయడము నేర్చుకోవాలి.

**"ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి."** - 1 పేతురు 5:7

దేనిని గూర్చి చింతించవద్దంటే ఏపని చేయకుండ సమయం వృథాచేస్తు కూర్చోమని కాదు. నీ చేతికి వచ్చిన ఏ పనియైనను శక్తి లోపము లేకుండ చేయాలి. నీవు చేయగలిగినది చేసినప్పుడు నీవు చేయలేనిది దేవుడు చేస్తాడు. నీకు అసాధ్యమైన కార్యములకొరకు దేవుని మీద ఆధారపడాలి.

కానాను విందులో ద్రాక్షారసము అయిపోయినప్పుడు యేసు ప్రభువు శిష్యులతో - ఆరు రాతిబానలు తెచ్చి వాటిని అంచుల మట్టుకు నీళ్లతో నింపమన్నాడు. అది వారు చేయగలరు, ఆలాగున చేశారు. నీటిని ద్రాక్షారసముగా మార్చడము వారికి చేతకాదు. వారు చేయలేనిది ప్రభువు చేశాడు. కొన్ని కార్యములు మన వశములో ఉండవు. మనకు అసాధ్యముగా అనిపిస్తాయి. కాని చింతంచకుండ వాటికొరకు ప్రార్థన చేయాలి. ఆయన సమస్తము చేయువాడని, సర్వశక్తిగల దేవుడని, ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదని విశ్వసించాలి. అప్పుడే ఆయన నీ కార్యములన్నిటిని జరిగిస్తాడు.

నీవు దేనికొరకు చింతిస్తున్నావు? ఎందుకు భయపడుతున్నావు? మీ తలవెంట్రుక లన్నియు లెక్కింపబడియున్నవి. నా సెలవు లేకుండ ఒక్కటైన నేల రాలదంటున్నాడు. భయపడకుము, పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తని దేవుడు సెలవిస్తున్నాడు. స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను మరచునా? వారైనా మరచుదురు గాని నేను నిన్ను మరువను, నిత్యము నీ ప్రాకారములు నా యెదుట ఉన్నవి; భయపడకుము నేను నీకు సహాయము చేస్తాను; నీవు అగ్ని మధ్యలో నడచినా జ్వాలలు నిన్ను కాల్చవు. ఇలాంటి ప్రశస్తమైన దేవుని వాగ్దానములెన్నో పరిశుద్ధ గ్రంథములో ఉండగా నీకెందుకు చింత, వ్యాకులము. దేవునియందు విశ్వాసముతో వాగ్దానములు స్వతంత్రించుకొని ప్రార్థించు. నీ భారమంతా ఆయనమీద వేయాలి. ఆయనే నిన్ను ఆదుకుంటాడు. ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించాలి.

అపో. పౌలు చెరసాలలో నుండి ఫిలిప్పీ సంఘమునకు లేఖ వ్రాస్తు - ఈలాగు అంటున్నాడు. **"ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి. మీ సహనమును సకల జనులకు తెలియబడనియ్యుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును తలంపులకును కావలియుండును."**

- ఫిలిప్పీ 4:4-7

ఏ విషయంలో చింతించకుండ ప్రతి విషయములో కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయాలి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము మీ తలంపులకు కావలియుండి మిమ్మును రక్షిస్తుంది.

సాధారణముగా మనము చింతించే వాటిలో ఎక్కువ శాతము మన జీవితములో సంభవింపవు. దేవుని కృప మన యెడల అంత హెచ్చుగా ఉంది. వ్యర్థమైన వాటికొరకు చింతిస్తూ నీ ఆరోగ్యము పాడుచేసుకుంటావు. కొందరు రోగము రాకముందే మందులు మ్రింగుతారు. నీతిమంతులు విశ్వాసము మూలముగా బ్రదుకుతారు. దేవుడే నీ ప్రాణమును కాపాడుతాడు. కొందరికి ఎప్పుడూ ఇతరులు నా గురించి ఏమనుకుంటున్నారో యన్న చింత ఉంటుంది. ఎవరో ఏదో అనుకుంటారని కాదు, దేవుడు నిన్ను గూర్చి ఏమను కుంటున్నాడన్న చింత ఉంటే చాలు. కొందరు వారికున్న అనారోగ్యమును బట్టి చింతించి డిప్రెషన్‌లోకి వెళ్లిపోతారు. **"స్వస్థపరుచు యెహోవాను నేనే"** అన్న ఆయన వాగ్దానము జ్ఞాపకము చేసికో, ప్రార్థించు, దేవుడు స్వస్థపరుస్తాడు. నీవు నీ జీవితములో దేవుని కలిగియుండాలి, లేకుంటే ఆకు కదిలినా భయపడతావు. దేవుని యందు విశ్వాసముంచు, దేవుడు చేసిన ఉపకారములు జ్ఞాపకము చేసికొని దేవుని స్తుతించినపుడు నీ చింత, భయము తొలగిపోతాయి. ఎవనికి యాకోబు దేవుడు సహాయుడగునో ఆ నరుడు ధన్యుడు. చింతించే వారు పై వాగ్దానము జ్ఞాపకము చేసికోవాలి.

**"నా జనులు నా నామము తెలిసికొందురు నేనున్నానని చెప్పువాడను నేనే అని వారు ఆ దినమున తెలిసికొందురు."** - యెషయా 52:6

దేవుడు ఉన్నవాడు అనువాడై యున్నాడు. ఆయన నిన్న, నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నవాడు. నీవు ఎవరినైనా ప్రేమిస్తే కాలము గడుస్తున్న కొలది ఆ వ్యక్తి స్వభావము మారిపోవచ్చు. అతని ప్రేమలో మార్పు రావచ్చు. కాని దేవుడు ఎప్పుడూ నిన్ను ప్రేమిస్తాడు. నీకు తోడై యుండి నీకు సహాయం చేస్తూ నిన్ను నడిపిస్తాడు. మనుష్యులను నమ్ముకుంటే వారెప్పుడూ సహాయము చేయలేరు. వారు ఈ లోకము నుండి దాటిపోతారు. లేదా సహాయంచేసే శక్తిని కోల్పోతారు. కాని మన దేవుడు **'ఉన్నవాడు అనువాడు'** సర్వకాలము నీతో ఉంటాడు.

నీవేదైనా అనారోగ్యముతో డాక్టర్ దగ్గరకు వెళితే మీకేమైనా టెన్షన్

ఉందా? దేని గురించి అయినా చింతిస్తున్నారా? అని అడుగుతారు. చింతించుట మాని మెడిటేషన్ చేయమంటారు. చాలా మంది యౌవనబిడ్డలు ఈ మధ్య హార్ట్ ఎటాక్‌కు గురవుతున్నారు. గుండెపోటు రావడానికి ప్రధాన కారణము చింతే. చావుకు వయస్సుతో సంబంధం లేకుండా పోయింది. అందుకే నీ దేహమును నశింపజేసే చింతను వ్యాకులమును నీలోనుండి తొలగించుకోవాలి. 32 సంవత్సరాల ఒక యౌవనస్థుడు హైటెక్ సిటీలోని ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగము చేస్తున్నాడు. ఒక రోజు ఉద్యోగమునకు బయలుదేరే ముందు గుండె నొప్పి వచ్చి పడిపోయాడు. ఇంటివారు అతనిని కారులో హాస్పిటల్‌కు తీసుకువెళ్తుండగా దారిలోనే మరణించాడు. ఈనాడు యౌవన బిడ్డలు ఎంత బిజీ అయిపోయారంటే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. అధికమైన ఒత్తిడికి లోనవుతున్నారు. ఏదేదో సాధించాలనే హడావుడిలో దేవుని మరచిపోతున్నారు. ఉదయమే లేచి కొద్దిసేపు దేవుని సన్నిధిలో గడిపితే దేవుడు కీడులనుండి తప్పిస్తాడు. ఆ దినమంతటికి కావలసిన ఆయన కృపనిస్తాడు.

విశ్వాసికి ఎప్పుడూ కొంత ప్రశాంతమైన సమయముండాలి. ఉదయమే ఏ సమస్యలు ఎదుర్కొనక ముందే, ఎటువంటి అలజడి నీలో చోటు చేసికోకముందే ఒక గంట అయినా దేవుని సన్నిధిలో గడుపు. నీ భారము ఆయనకు తెలియజేయి. ఆయన నీతో ఏమి మాట్లాడుతున్నాడో ఆయన మాటలు విను. యేసు ప్రభువు విరామములేని పరిచర్య జరిగించినా శిష్యులను జనసమూహమును పంపించి ఏకాంతముగా కొండ మీదకు వెళ్లి మౌనముగా ప్రార్థించేవాడని సువార్తలో చూడగలము. సిలువ మరణమునకు ముందు కూడా ప్రభువు గెత్సేమనే తోటలో చింతాక్రాంతుడై బహు దుఃఖముతో వేదనతో – తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగించుము అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక అని ప్రార్థిస్తాడు. మన చింత యావత్తు ఆయనమీద వేసికొని చింతాక్రాంతుడయ్యాడు.

**"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను."** – యెషయా 53:4

ఈ రోజు నీవనుభవించే చింత, వ్యాకులము బాధలన్నీ యేసుప్రభువు సిలువలో భరించాడు. సమస్తము సమాప్తము చేశాడు. ఇంక నీవు చింతించే అవసరము లేదు. యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించి ప్రార్థన చేస్తే నీకు విడుదల కలుగుతుంది.

ఈ లోకములో మనము సమస్యలలో ఉన్నప్పుడు పరిచయమున్న వారు, సన్నిహితులు మీరేమి చింతించకండి అంటారు గాని దానికి పరిష్కారం చూపించరు. కాని పరిశుద్ధ గ్రంథములో నీ ప్రతి సమస్యకు పరిష్కార మార్గముంది. నా కాలేజీ రోజుల్లో 'డెల్ కార్నిష్' వ్రాసిన "How to Stop worrying and start living" అనే పుస్తకము చదివాను. ఈ పుస్తకముయొక్క రచయిత దానిలో చింతించుట మాని ఉత్సాహ వంతముగా ఎలా జీవించాలో వ్రాశాడు. కాని అతడే సమస్య వచ్చినప్పుడు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసింది. పరిశుద్ధ గ్రంథము చదివితే ప్రతి సమస్యకు పరిహారి యేసే. **"నేనే మార్గము సత్యము జీవమునై యున్నాను", "నా శాంతిని మీ కనుగ్రహిస్తున్నాను, లోకమిచ్చునట్లు కాదని"** యేసుప్రభువు చెప్పాడు. ఆయన సిలువలో వ్రేలాడుతూ దేహమంతా గాయములతో రక్తసిక్తమైయుండి బాధ ననుభవిస్తూ కూడ ఆయన తన శాంతిని సమాధానమును కోల్పోలేదు. నీ పరిస్థితులు తారుమారైనా, అనారోగ్యము నిన్ను బాధిస్తున్నా, ఆర్థిక సమస్యలు నిన్ను వేధిస్తున్నా నీవు నీ సమాధానము కోల్పోకు. సిలువలో వ్రేలాడుతున్న ఆయనను తేరిచూడు. నీకు దివ్యమైన సమాధానము కలుగుతుంది.

ఎవరిమనస్సు ఆయన మీద ఆనుకుంటుందో వారిని పూర్ణశాంతి గలవారిగా చేస్తాడు. (యెషయా 26:3)

నాకెంత భారమున్నా దేవునికే తెలియజేస్తాను. ఏ సమస్య అయినా ఆయనకు అప్పగిస్తాను. సేవ ఆరంభించినప్పటినుండి ఇప్పటివరకు నన్ను నడిపించిన దేవుడు ఇప్పుడు కూడ నడిపిస్తాడు అని విశ్వాసము. గత కాలములో దేవుడు చేసిన మేలులను జ్ఞాపకము చేసికొని ధైర్యము తెచ్చుకుంటాను. దేవునికి సమస్తము సాధ్యమని విశ్వాసముతో ప్రార్థన చేస్తాను. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానముతో నింపబడతాను.

మన హృదయములోనుండి చింతను తొలగించుకొని దేవుని సన్నిధితో హృదయము నింపుకోవాలి. దేవుని స్తుతించాలి. దేవుని వాక్యము చదువాలి. ప్రార్థన చేయాలి. నీ చింతలన్నీ ఆయన పాదములయొద్ద పెట్టాలి. అప్పుడే నీకు విశ్రాంతి లభిస్తుంది. విశ్వాసమునకు కర్తయైన యేసు వైపే చూస్తు నీవు ముందుకు సాగాలి.

**"నీ భారము యెహోవామీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును నీతిమంతులను ఆయన ఎన్నడును కదలనీయడు."** – కీర్తన 55:22

**ప్రార్థన:** ప్రభువా, ప్రతి విధమైన చింతను మాలోనుండి తొలగించి నీ సన్నిధితో మా హృదయము నింపు. సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానముతో మమ్ము నింపు. ప్రతి చింతను జయించే శక్తి అనుగ్రహించుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. – ఆమేన్!


**దయచేసి గమనించండి** UPF Ph. 040-27624030, 27624031

**"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను బ్యాంకు ద్వారా మాకు పంపగలరు. మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.**

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**

**IFSC Code ANDB0001339** ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ANDB0001339

**ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేది, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.**

# దేవుని సహస్రనామములు

## 243. నిన్న నేడు ఒక్కటే రీతిగా ఉన్నవాడు

– హెబ్రీ 13:8

**"యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును."** – హెబ్రీ 13:8

ఎవరయినా మీకు తెలిసినవారు – మీకు పరిచయమైన రోజు నుండి ఇప్పటి వరకు ఏమాత్రము మార్పు లేకుండా ఎవరైనా ఉన్నారా? ఎవరూ ఉండరు. మార్పు అనేది సహజమే. మారుతూనే వుంటారు. మారుతున్న ప్రపంచముతో పాటు మనుష్యులు మారుతూనే వుంటారు. ఎందుకండి ఎవరినో గూర్చి ఆలోచించడము. మనకు మనమే గమనించు కున్నట్లయితే దినమంతా ఒక్కటేరీతిగా ఉండము. ఒకసారి నవ్వుతాము. ఒకసారి కోపముతో కస్సుబుస్సు మంటు, మండిపడుతుంటాము. కొన్నిసార్లు ఏడుస్తాము. కొన్నిసార్లు భయముతో ఉంటాము. నేను మొన్నటిరోజు మా పాత ఫోటో ఆల్బమ్ తీసి చూశాను. నేను స్కూల్‌లో చదువుకునేటప్పుడు, కాలేజ్‌కు వెళ్లేటప్పటి ఫోటో, పెళ్లి నాటి ఫోటోలు అన్నీ చూశాను. అరె అప్పుడు నేను ఎంత అందంగా, చూస్తూ వుంటే చూడాలనిపించే రీతిగా ఉన్నాను. మరి ఇప్పటి ఫోటోలు అసలు చూడ బుద్ధి కాదు. మన శరీరములో అనునిత్యము మార్పు జరుగుతూనే వుంటుంది. కాని మన ప్రభువు నిన్న నేడు నిరంతరము ఒకటే రీతిగా ఉన్నాడు. ఆయన యుగయుగములకు ఒకటే రీతిగా ఉండేవాడు.

మారుతున్న లోకములో విశ్వాసి ఎన్నడు మారని ప్రభువునే ఆశ్రయించాలి. కొందరు బంధువులను ఆశ్రయిస్తారు. కొందరు అన్నదమ్ములను అక్క చెల్లెళ్లను ఆశ్రయిస్తారు. కొన్నిసార్లు భార్య భర్తను ఆశ్రయిస్తుంది. మనము వారి సహాయమును కోరినప్పుడు కొన్ని సార్లు వారు ముఖము చిన్నబుచ్చుకుంటారు. భక్తిహీనులు తమ ముఖము మాడ్చుకుంటారని వాక్యములో ఉంది.

**"భక్తిహీనుడు తన ముఖమును మాడ్చుకొనును. యథార్థవంతుడు తన ప్రవర్తనను చక్కపరచుకొనును."** – సామె. 21:29

కాని మనము నమ్మిన ప్రభువు అలాంటివాడు కాదు. ఆయనలో ఏ మార్పులేదు. ఆయన ఎల్లప్పుడు ఒక్కటేరీతిగా వుంటాడు.

**"లాబాను కుమారులు - మన తండ్రికి కలిగినది యావత్తును యాకోబు తీసికొని, మన తండ్రికి కలిగిన దానివలన ఈ యావదాస్తి సంపాదించెనని చెప్పుకొనిన మాటలు యాకోబు వినెను. మరియు అతడు లాబాను ముఖము చూచినప్పుడు అది నిన్న మొన్న ఉండినట్లు అతనియెడల ఉండలేదు. అప్పుడు యెహోవా - నీ పితరుల దేశమునకు నీ బంధువులయొద్దకు తిరిగి వెళ్లుము. నేను నీకు తోడై యుండెదనని యాకోబుతో చెప్పగా."** – ఆదికాం. 31:1-3

యాకోబు అన్నకు భయపడి ఇంటినుండి పారిపోయి తన మామయైన లాబాను దగ్గర ఉంటాడు. ఏడు సంవత్సరములు కష్టపడి మామకు కొలువు చేసి లేయాను వివాహము చేసికుంటాడు. తాను ప్రేమించిన రాహేలును వివాహము చేసికోవడానికి మరి ఏడు సంవత్సరములు కొలువు చేశాడు. ఎంతో కష్టపడి అభివృద్ధి పొందాడు. శ్రమల ద్వారా పైకొచ్చాడు. మామయైన లాబాను కుమారులు యాకోబు అభివృద్ధిని చూడగానే అసూయపడతారు. ఒక కర్రతో యొర్దాను దాటాడు. ఇప్పుడు ఎంతగా అభివృద్ధి పొందాడు. ఈయన ఇంకా ఇక్కడే వుంటే మాకు ప్రమాదమని ఏలాగైన యాకోబును పంపించేయాలని మన తండ్రి యావదాస్తితో ఇతడు అభివృద్ధి పొందెనని అంటారు. యాకోబు చెవిన ఈ మాటలు పడగానే మామయైన లాబాను ముఖము చూస్తాడు. అది నిన్నటిలాగా లేదు. కుమారుల మాటలు విని లాబాను తన ముఖము ముడుచుకున్నాడు. అప్పుడు యాకోబుకు దేవుని వాక్కు ప్రత్యక్షమై – తిరిగి నీ పితరుల దేశమునకు, నీ బంధువుల ఇంటికి వెళ్లు, నేను నీకు తోడైయుంటానని చెపుతాడు. యాకోబు తన భార్యలిద్దరిని పిలచి మనము ఇంక ఇక్కడ నుండి వెళ్లిపోయే సమయము వచ్చింది. మీ తండ్రియైన లాబాను నిన్నటి వరకు బాగానే ఉన్నాడు. కుమారుల మాటలతో మారిపోయాడు. తన యావదాస్తిని మనము ఆక్రమించుకొంటామని ముఖము ముడుచుకున్నాడు. నా తండ్రియొక్క దేవుడు, నా పితరుల దేవుడు, అబ్రాహాము ఇస్సాకుల దేవుడు కూడ నన్ను తిరిగి నా పితరుల దేశమునకు వెళ్లమంటున్నాడు. ఆయన నాకు తోడుగా ఉంటానని వాగ్దానం చేశాడు. నమ్మదగిన దేవుడు, మాటతప్పని దేవుడు నన్ను విడువడు, ఎడబాయడు. తన కృపను ఎడముచేయని దేవుడు మనకు తోడైయుంటాడు కనుక తిరిగి వెళ్లిపోదామని చెప్పాడు.

**"యాకోబు పొలములో తన మందయొద్దకు రాహేలును లేయాను పిలువనంపి వారితో యిట్లనెను. మీ తండ్రి కటాక్షము నిన్న మొన్న నామీద ఉండినట్లు ఇప్పుడు నామీద నుండలేదని నాకు కనబడుచున్నది; అయితే నా తండ్రియొక్క దేవుడు నాకు తోడైయున్నాడు. మీ తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువు చేసితినని మీకు తెలిసే యున్నది. మీ తండ్రి నన్ను మోసపుచ్చి పదిమార్లు నా జీతము మార్చెను; అయినను-దేవుడు అతని నాకు హాని చేయ నియ్యలేదు."** – ఆదికాం. 31:4-7

మనుష్యులను ఆశ్రయిస్తే ఇలాగే వుంటుంది. కాలముతో పాటు వారు మారిపోతారు. కాని దేవుడు మార్పులేనివాడు. నిన్న నేడు నిరంతరము ఒకటేరీతిగా ఉన్నవాడు. ఈ దినమున మీకు సహాయము చేసేవారు, మీపైన సానుభూతి చూపేవారు మారిపోయి మిమ్మును చూడగానే లాబాను వలే ముఖము ముడుచుకుంటున్నారా? వెంటనే ఈ నామమెత్తి ప్రార్థించండి. కొన్నిసార్లు కుటుంబములో భార్య మూతి ముడుచుకుంటుంది. కొన్నిసార్లు నీ భర్త ముఖము ముడుచుకుంటాడు. ఏది ఏమైనను ఎవరు ముఖము ముడుచుకున్న సరే ఈ నామముతో ప్రార్థించు. దేవా, నిన్నటి వరకు బాగానే ఉన్నారు. ఈ రోజు ఏమయిందో తెలియదు. రేపు ఎలాగుంటారో తెలియదు. దిన దిన గండము నూరేళ్ల ఆయుస్సు అన్నట్లుగా వుంది. నేను ఆశ్రయించిన వారు మారిపోతారేమో గాని నీవు మారవు. ఎల్లకాలము నిన్నే ఆశ్రయిస్తాను. నిన్నే నమ్ముకుంటాను. నీవు నాకు తోడైయుండి, నన్ను నడిపించుమని ప్రార్థించు. తప్పకుండ నిన్ను నడిపిస్తాడు.

## 244. ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు

– రోమా 15:6

**"మీరేకభావము గలవారై యేకగ్రీవముగా మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్తప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక."**

– రోమా 15:5,6

ఇంతకు ముందు సమస్తమైన ఆదరణను అనుగ్రహించే దేవుడు

అనే నామము ధ్యానించాము. ఇప్పుడు **"ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు"** అనే నామము ధ్యానించుకుందాము. ఆయన ఓర్పునకు కర్త. విశ్వాసమునకు కర్త, ప్రేమకు కర్త, ఆదరణకు కర్త, ఆశీర్వాదమునకు కర్త. ఇవన్ని డబ్బు పెడితే లభించవు. నీకు ఇవ్వడానికి ఎవ్వరి దగ్గర ఉండవు. ఆయనే ఓర్పునకును, ఆదరణకును కర్తయగు దేవుడు. నీకు జీవితములో ఓర్పు కావాలంటే ఆయన పాదములు పట్టుకోవలసిందే. ఓర్పు, సహనము, దీర్ఘశాంతము ఆయన ఊటల్లోనుండి మనము పొందాలి. దీర్ఘశాంతము ఆత్మఫలమై యున్నది. ఆత్మయొక్క ఫలము నవరుచులు.

**"అయితే ఆత్మఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము, ఆశానిగ్రహము."**

– గలతీ 5:22

ఓర్పు, సహనము, దీర్ఘశాంతము వీటన్నిటి భావము ఒకటే దీర్ఘశాంతము. దైవికమైన స్వభావము ఆయనే ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు. నీ వ్యక్తిగత జీవితములో, కుటుంబ జీవితములో, ఉద్యోగ స్థలములో నిలబడాలి అంటే ఓర్పు, సహనము కావాలి. సేవ చేయాలన్నా, ఒక సంఘమును నడిపించాలన్నా ఓర్పు, ఆదరణ కావాలి. బంధువుల మధ్య సఖ్యతతో మెలగాలంటే ఓర్పు, సహనము, ప్రేమ కావాలి. ఓర్పు అనేది గొప్ప సుగుణము. దైవికమైన స్వభావము. ప్రార్థన చేసి ప్రభువు సన్నిధిలో కనిపెట్టేవారు ఈ స్వభావము పొందుతారు. ఓర్పు కలిగిన వారిని సహనశీలురుగ సమాజము గౌరవిస్తుంది. దేవుడిచ్చిన వాగ్దానముల నెరవేర్పు కొరకు కనిపెట్టాలన్నా నీకు ఓర్పుకావాలి. మాట ఇచ్చిన దేవుడు తప్పకుండ తగిన కాలములో నెరవేరుస్తాడు. దానికొరకు ఓర్పుతో కనిపెట్టాలి. అబ్రాహాము దేవుడు తనకు చేసిన వాగ్దానముల నెరవేర్పు కొరకు ఓర్పుతో కనిపెట్టి పొందాడు.

**"కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమైయున్నది."**

– హెబ్రీ 10:35,36

**"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించి యున్నందున మనముకూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనముయొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు. మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి."**

– హెబ్రీ 12:1-3

కొన్నిసార్లు అనుకుంటాము – మనమే చాలా గొప్ప బాధలు అనుభవిస్తున్నామని. ఇంకెవ్వరికి ఇలాంటి బాధలు లేవని. కాని ఒక్కసారి సిలువతట్టు చూడు. భూమికిని ఆకాశమునకు మధ్య సిలువ కొయ్యపై ప్రభువు ఏ విధముగా వ్రేలాడుతున్నాడు. ఆయనలో ఎంత సహనము, ఎంత ఓర్పు. ఆయన బాధింపబడుతు బదులు మాట్లాడటము లేదు. నింద, దూషణలు, కొరడా దెబ్బలు తింటున్నాడు.

తలపై ముళ్ళకిరీటము పెట్టారు. ప్రక్కలో బల్లెముతో పొడిచారు. పిడుగుద్దులు గుద్దుతూ ముఖముపై ఉమ్మివేస్తున్నారు. పటు బాధలు పడుతున్నాడు. అయినను మౌనముగా సహిస్తున్నాడు. ఆ సిలువలో వ్రేలాడుతున్న ప్రభువును జ్ఞాపకము చేసికున్నప్పుడు మన ప్రాణములు తెప్పరిల్లుతాయి. అందుకే సిలువధ్యానము మనకు ఓర్పును, సహనము నిస్తుంది. మన ప్రాణములు విసుకక, అలసట పడకుండు నిమిత్తము – పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసినవన్ని ఓర్చుకొనిన ప్రభువును తలంచుకోవాలి.

ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ ఆపుతుందని జ్ఞానియైన సొలొమోను ప్రసంగి గ్రంథములో వ్రాశాడు.

**"ఏలువాడు నీమీద కోపపడినయెడల నీ ఉద్యోగమునుండి నీవు తొలగిపోకుము; ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును."**

– ప్రసంగి 10:4

మనము సాధారణముగా వింటూనే ఉంటాము. యజమానుడు కోపగించాడని, అతని మాటలు సహించలేక చక్కని ఉద్యోగములు వదిలివేస్తారు. నీవు ఉద్యోగ స్థలములో యజమానుని మెప్పు పొందాలంటే ఓర్పు కావాలి. ఉద్యోగము పోతే నీకే నష్టము. నీ కడుపే మాడుతుంది. నీ రోషము, పౌరుషము నిన్ను గట్టెక్కించలేవు. ఎప్పుడయితే ఓర్పు కలిగి యుంటారో అప్పుడు గొప్ప ద్రోహకార్యములు జరుగవు. అందుకే ఓర్పు మనకు ఎంతో అవసరము.

**"మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు."**

– లూకా 21:19

ఆయన సువార్త పరిచర్యకొరకు శిష్యులను పంపేటప్పుడు కొన్ని హెచ్చరిక మాటలు బోధిస్తాడు. మీకు అనేకమైన శ్రమలు కలుగుతాయి. కాని ఓర్పుచేత మీ ప్రాణములు మీరు దక్కించుకుంటారు. సేవ అంటే ఏదో తేలికైన పని అనుకోకండి. నన్ను వెంబడింపగోరువాడు తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువనెత్తుకొని ప్రతి దినము నన్ను వెంబడించాలి. ఎన్నో శ్రమలు ఎదుర్కొంటారు. అప్పుడు సిలువను ప్రక్కకు పెట్టి పారిపోవడము కాదు. కాని ఓర్పుతో కొనసాగించాలి. ఓర్పుచేతనే మీ ప్రాణములు దక్కించుకొందురు.

**"ఆసక్తి విషయములో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి. నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి."**

– రోమా 12:11,12

శ్రమలో ఓర్పు, ప్రార్థనలో పట్టుదల కలిగి నిరీక్షణగలవారమై ప్రభువులో ఆనందిస్తూ ముందుకు సాగిపోవాలి. అప్పుడే క్రైస్తవ జీవితములో జయము లభిస్తుంది. శ్రమలద్వారా ఎన్నో ఆశీర్వాదములు పొందుతాము. శ్రమలు అనుభవించడానికి ఎవరూ ఇష్టపడరు. కాని మహా భక్తులు శ్రమల కొరకు ఎదురుచూస్తారు. శ్రమలయందు అతిశయిస్తారు. శ్రమలలో ఆనందిస్తారు. శ్రమలకు భయపడరు. శ్రమలు ఎదుర్కొనడానికి దేవుని సన్నిధిలో కూర్చొని శక్తిని బలమును ఓర్పును సహనమును దేవునినుండి పొందుతారు.

ఇక్కడ ఆరాధనకు ఒక కుటుంబము వస్తుంది. వారి కుమారునికి దాదాపు 13 సంవత్సరముల వయస్సు వుంటుంది. నడువలేడు. ఏపని చేసుకోలేడు. బాబును ఎక్కడికైనా తీసుకెళ్ళాలంటే వీల్ చెయిర్‌లో కూర్చోబెట్టి తీసుకెళ్లాలి. లేదా తండ్రి ఎత్తికోవాలి. ఇద్దరు కూడా ఉద్యోగస్తులే. ఒకరోజు ప్రార్థన కొరకు కుమారుడిని ఎత్తికొని వచ్చాడు. తండ్రి బరువు మోయలేక ఆయాసపడుతూ చెమటతో తడిసిపోయాడు. చిన్నపిల్లలయితే ఎత్తుకుంటాము గాని 13 సం॥ల బాబు, రోజు రోజుకూ బరువెక్కుతున్న ఆ బిడ్డను మోయడము ఎంత కష్టము. ఆరోగ్యము బాగా వుండి అన్నీ అవయవములు సరిగా ఉన్న పిల్లలను సంరక్షించడము, వారి ఆలనా

పాలనా చూడటమే కష్టము. కాని ఆ తల్లిదండ్రులకు ఎంత ఓపిక, ఎంత సహనము. కనీసము నడువ లేదు. సొంత పనులు చేసికోలేని ఆ బిడ్డను సంరక్షించడము, అతడి ఆలనపాలన చూడాలి. ఆ బిడ్డ గురించి ఎంతో శ్రద్ధ తీసికోవాలి. ఎంత కష్టము. ఇలాంటి శ్రమలు అనుభవించడానికి మనము ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుని సహాయము అడిగి పొందాలి. ఎక్కువమంది పిల్లలున్న తల్లికి ఓర్పు ఎక్కువగా ఉంటుంది. ఒకరిద్దరు పిల్లలున్న తల్లికి అంత ఓర్పు వుండదు. అసలే పిల్లలు లేని తల్లికి ఓర్పే ఉండదు. చాలా అసహనముగా వుంటారు. పెళ్లికాని యౌవనస్థులకయితే ముక్కు మీదనే కోపము. ప్రతి విషయముకు కోపముతో మండిపడుతుంటారు. అంటే మన జీవితములో ఏలాగు శ్రమ లనుభవిస్తుంటామో అలాగున మెత్తబడి పోతాము. ఓర్పు, సహనము అలవాటై పోతుంది.

ఒక యౌవనస్థుడు కాపరి దగ్గరకు వెళ్లి నాకు ఓర్పు కావాలి. నా కొరకు ప్రార్థించమని అడిగాడు. ఆ కాపరి యౌవనస్థుని తలమీద చేతులుంచి దేవా, ఈ బిడ్డకు శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. ప్రార్థన విని అతడు భయపడిపోయి, ఇదేంటి పాస్టర్‌గారు, నేను 'ఓర్పు' కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు దయచేయమని ప్రార్థించారు. అసలు మీరు నా విన్నపము సరిగా విన్నారా? అని అడిగాడు. ఆ పాస్టర్ గారు యౌవనస్థునితో నీకు ఓర్పు కావాలంటే నీవు శ్రమల గుండా వెళ్లాల్సిందే. మరే మార్గము లేదు అని చెప్పాడు.

**"అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదము."**

– రోమా 5:3

శ్రమద్వారా ఓర్పు, ఓర్పుద్వారా పరీక్ష, పరీక్షద్వారా నిరీక్షణ కలుగుతుంది. ఈ నిరీక్షణ మనలనెన్నడును సిగ్గుపరచదు కనుక శ్రమలయందు విశ్వాసి అతిశయించాలి. శ్రమయందు సణగడము, గొణగడము, తలబాదుకోవడము కాదు. శ్రమలయందు విశ్వాసి ఆనందించాలి. శ్రమల కొరకు దేవుని స్తుతించాలి. అప్పుడు దేవుడు నిన్ను నూతన బలముతో నింపుతాడు. జయము అనుగ్రహించే దేవుడు నీకు శ్రమలనుండి విడుదలనిచ్చి గొప్ప జయమనుగ్రహిస్తాడు. పౌలు భక్తుడు సువార్త సేవలో ఎన్నో శ్రమలు అనుభవించాడు. ఎప్పుడయితే దేవుని పిలుపు అందుకున్నాడో ఆనాటినుండి హతసాక్షిగా మారే వరకు ఎన్నో కఠినశ్రమలు అనుభవించాడు. అయినను దేవుని వదలలేదు. దేవుడు పౌలును వదలలేదు. దేవుని ఊటల్లో నుండి ఓర్పు, సహనము, ప్రేమ, విశ్వాసము, నిరీక్షణలను పొంది సువార్త పరిచర్య నిమిత్తము పానార్పణముగా పోయబడ్డాడు. ఓర్పుతో తన పరుగును తుదముట్టించి విశ్వాసము కాపాడుకొని నీతి కిరీటమును పొందాడు. అందుకే శ్రమలయందు అతిశయస్తున్నానని అంటున్నాడు. ఓర్పు కావాలంటే ప్రార్థన చేసి పొందాలి.

దావీదు భక్తుడు శత్రువైన గొల్యాతును హతమార్చడానికి ప్రవాహముచేత అరగ కొట్టబడిన నున్నటి రాళ్లను ఏటిలోయలోకి వెళ్లి ఏరుకున్నాడు. ఎందుకంటే నున్నటిరాయికే శక్తి ఎక్కువగా వుంటుంది. అవి నీటి ఉరవడి తాకిడికి అటు ఇటు కొట్టబడి నున్నగా మారిపోతాయి. అలాగే విశ్వాసి శ్రమలనే అలలతో కొట్టబడినప్పుడు శక్తివంతముగా మారిపోతున్నాడు. ఓర్పు, సహనము పొందుతున్నాడు. ఇతరులను ఆదరించడానికి శక్తిని పొందుతున్నాడు.

వార్తా పత్రికలో చదివాను. కుమారుడు తన వల్ల పుట్టలేదు అనే అనుమానముతో ప్రతిక్షణము భార్యను వేదించేవాడట. పాపము భార్య చాలా మంచిది. ఎలాంటి చెడు గుణములు లేవు. తన భర్తను ఎంతగానో ప్రేమిస్తుంది. కాని భర్తకేమో భార్యమీద అనుమానము. పుట్టిన బిడ్డ నాకు పుట్టలేదని అనుక్షణము వేదిస్తున్నాడు. ఈ సహోదరి 9 సంవత్సరాలు ఎంతగానో ఓర్చుకుంది. ఇంక ఆమెలో ఓర్పు నశించిపోయింది. ఒక రోజు రాత్రి భర్త నిద్రపోతుంటే గొడ్డలితో తల పగులగొట్టింది. అప్పటికప్పుడే అతడు చనిపోయాడు. ఇంక సహించడానికి ఆమెకు వీలు కాలేదు. యేసు ప్రభువును గూర్చి తెలిసికొనియుంటే, ఓర్పు ఎక్కడ లభిస్తుందో, ఎక్కడ నుండి పొందాలో గ్రహించేది. ఆయనే ఓర్పునకును, ఆదరణకును కర్తయగు దేవుడు అని తెలిసుంటే ఆయన ఊటల్లో నుండి ఓర్పు పొందగలిగేది. స్వశక్తితో కొన్ని సంవత్సరాలు ఓర్చుకో గలిగింది. భరించలేక ప్రాణాలు తీసింది. అదే ప్రభువులో ఉన్న విశ్వాసురాలైన స్త్రీ అయితే ఓర్పు నశించి పోయినప్పుడు ప్రభువు పాదాలమీద పడియుండేది. కటకటాల పాలైనా ఫరవాలేదని చంపేసింది. ప్రభువులో ఉన్నవారికి ఇలాంటి తలంపులు రావు.

ఎందుకంటే ఆయనే ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు. మనము ప్రార్థన చేసేటప్పుడు ఏవో వ్యర్థమైనవాటిని అడుగకుండ నామములు ఎత్తి ప్రార్థించాలి. ప్రభువా, నాకు ఓర్పులేదు. నేను అలసి పోయాను. నా భర్త నన్ను అర్థము చేసికోవడము లేదు, పిల్లలు మొటుప్రవర్తన గలిగినవారు. నన్ను నా భార్య అనుమానిస్తుంది. ఇంకేమాత్రము నాకు సహించేశక్తి లేదు. నా ఓర్పు నశించిపోయింది. నీవు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడవు. నా జీవితములో కావలసిన ఓర్పు, సహనము, ఆదరణ నాకు దయచేయమని ప్రార్థించాలి. అప్పుడు నీ జీవితము సాఫీగా సాగిపోతుంది. ఆగిపోదు. నీ జీవితయాత్రలో నీవు ఒంటరిగా లేవు. నీకు యేసు ప్రభువు తోడుగా ఉన్నాడు. ఆయన పాదాలు పట్టుకో. ప్రార్థన చేయి, నేనదే విధముగా ప్రార్థిస్తాను. కొన్నిసార్లు నా ఓర్పు నశించిపోతుంది. వెంటనే ప్రభువు పాదాలు పట్టుకుంటాను. ఆయన ఊటల్లోనుండి ఓర్పును పొందుతాను.

ఓర్చుకుంటే ఓరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. కోడిగుడ్డు ఓర్చుకుంటే పట్టెడవుతుందని అంటారు. ఏవిధముగా నంటే గుడ్డు కోడిపెట్ట క్రింద 21 రోజులు ఓర్చుకుంటుంది. పిల్ల బయటకు వస్తుంది. పిల్ల ఓర్చుకుంటే క్రమక్రమముగా ఎదిగి బలమైన రెక్కలుగల పెద్ద కోడి అవుతుంది. అది కోసి వండితే పట్టెడు అవుతుంది. కాబట్టి ఓర్పులో ఎన్నో ఆశీర్వాదములు ఇమిడియున్నాయి. ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ ఆపుతుంది. కనుక ఓర్పు దయచేయుమని ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవునికి మొఱ్ఱపెట్టాలి. ఆయన ఊటల్లోనుండి పొందాలి. ❀ - సశేషం


## యు.పి.ఎఫ్. ఇంగ్లీషు ఆరాధన

యు.పి.ఎఫ్. **ఇంగ్లీషు ఆరాధన** ఏప్రిల్ 3వ తేది నుండి ప్రతి ఆదివారము సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, అడిక్‌మెట్‌లో జరుగును. అనంతరం సా॥ 6 గం॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు **తెలుగు ఆరాధన** జరుగునని తెలియజేస్తున్నాము.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 89. సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాను.

- ప్రకటన 21:5

పత్మాసు ద్వీపములో యేసుక్రీస్తు ప్రియ శిష్యుడైన యోహానుకు కలిగిన పరమార్ధ జ్ఞానమే ఈ ప్రకటన గ్రంథము. **"అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని."** - ప్రకటన 21:1,2

పాతవి గతించెను; సమస్తము నూతనమాయెను. యెరూషలేము పట్టణము, భర్తకొరకు ఎదురుచూస్తున్న నూతన వధువు (సంఘము) వలె అలంకరింపబడి, అందము కలిగినదై క్రొత్త రూపముతో కనబడుతుందని అంటున్నాడు. యేసు ప్రభువును అంగీకరించిన వారికి దేవుడు నూతన స్వభావము ఇస్తాడు. ఇది యేసుక్రీస్తు రాకడకు సంబంధించిన వాగ్దానము. కాని దేవుడు మన దిన దిన జీవితంలో నూతన కార్యాలు చేస్తాడు. నీకు నూతనత్వం ఇస్తాడు; నీ స్వభావాన్ని నూతన పరుస్తాడు. నీవు నాలో, నా పిల్లల్లో, నా భర్తలో ఓ నూతన కార్యం జరగాలి. నా సంఘంలో, నా దేశంలో నూతన క్రియలను చూడాలి' అని ప్రార్థిస్తున్నట్లైతే ప్రభువు 'ఇదిగో నేనొక నూతన క్రియ చేయుచున్నాను' అని పలుకుతున్నాడు. ప్రభువు నిన్ను నూతన సృష్టిగా మారుస్తాడు.

ఓ పాడుబడి పాతదైన ఇంటికి ఫేస్‌లిఫ్ట్ చేస్తే దానికి న్యూలుక్ వస్తుంది. పాడైన గోడలన్నీ చక్కగా రిపేర్‌చేసి పెయింట్ వేసి తలుపులకు అలంకరణ చేస్తే ఇది ముందు చూసిన పాత ఇల్లులా లేదే అన్న రీతిగా కనబడుతుంది. కొన్నిసార్లు ముఖ్యంగా స్త్రీలు ముఖమంతా వాడిపోయిందని నల్లమచ్చలు, ఇతర కారణాలతో బ్యూటీ సెలూన్‌కు వెళ్తారు. ఫేస్‌లిఫ్ట్, ఫేషియల్ అని చేయించుకుంటారు. వారు బాగారుద్ది, అదీ-ఇదీ రాసి ముఖం చక్కగా చేస్తారు. అప్పుడు క్రొత్త ముఖంగా కనబడుతుంది. దేవుని కార్యాలు మరీ నూతనత్వం గలవి.

**"కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను."** - 2 కొరింథీ 5:17

నీవు నూతన కార్యాలకొరకు ఎదురుచూడాలి; ప్రార్థించాలి.

**"ఇదిగో నేనొక నూతన క్రియ చేయుచున్నాను. ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను. ఎడారిలో నదులు పారజేయుచున్నాను. నేను ఏర్పరచుకొనిన ప్రజలు త్రాగుటకు అరణ్యములో నీళ్లు పుట్టించుచున్నాను. ఎడారిలో నదులు కలుగజేయుచున్నాను. అడవి జంతువులును అడవి కుక్కలును నిప్పుకోళ్ళును నన్ను ఘనపరచును. నా నిమిత్తము నేను నిర్మించిన జనులు నా స్తోత్రమును ప్రచురము చేయుదురు."** - యెషయా 43:19-21

అరణ్యంలో త్రోవ కనబడదు. అరణ్యం దట్టంగా, చీకటిగా, భయంకరంగా ఉంటుంది. అరణ్యంలో ఏ త్రోవ కనబడదు. ఎటు ప్రయాణించాలో తోచదు. అటువంటి అరణ్యంలో దేవుడు త్రోవ కలుగజేస్తాడు. ఎడారిలో నదులు ప్రవహించడం అసాధ్యమైన కార్యం కాని దేవుడు ఎడారిలో నదులను ప్రవహింపజేయగలడు. బండనుండి నీళ్లు రావడం, సముద్రం పాయలు చేసి మార్గాన్ని సృష్టించడం; పర్వతాల్లో మార్గం ఏర్పాటు చేయడం వంటివన్నీ అసాధ్యమైనకార్యాలు. నేను చేసే నూతన కార్యాలకు అడవి జంతువులు, అడవి కుక్కలు, నిప్పుకోళ్లు నన్ను ఘనపరుస్తాయి; ఇవన్నీ నన్ను ఘనపరచే రీతిగా నేను సమస్తము నూతనమైనవిగా చేయగలనని దేవుడు చెబుతున్నాడు.

నీవు ఈ రోజు ఈ వాగ్దానాన్ని స్వతంత్రించుకోవాలి. కొన్ని ఏండ్ల తరబడి నీవు ఇబ్బందుల్లో ఉన్నావు. కొన్ని సంవత్సరములనుండి కొన్ని కార్యాలకొరకు ప్రార్థిస్తున్నావు. అయినా ఏ నూతనత్వం, మార్పు, చేర్పు కనబడలేదు; నా స్థితిగతులు మారలేదు. నా పరిస్థితులు మారలేదు. నా పరిస్థితి అలాగే ఉందని అనుకుంటున్న నీవు ఈ వాగ్దానాన్ని స్వతంత్రించుకో, ప్రభువా! నీవు సమస్తమును నూతనంగా చేయగలవు అని వాగ్దానం ఎత్తిపట్టి ప్రార్థించు. దేవుడు గొప్పవాడు. నీ ఆశ భంగము కానేరదు. దేవుడు సమస్తమును నూతనంగా చేయగలడు.

నేను సేవ ఆరంభించినప్పుడు ఒంటరిగా ప్రారంభించాను. కాని దేవుడు నాకు అనేక వాగ్దానములు ఇచ్చాడు. అవన్నీ ఎత్తిపట్టి ప్రార్థించాను. ఇప్పుడు సేవలో నాతో సహకరించేవారిని నేనే లెక్కబెట్టలేను. పట్టణంలోని అన్ని డినామినేషన్‌ల వారు నాతో సహకరిస్తారు. అందరు కాపరులు నన్ను గౌరవిస్తారు. దేవుడు నాకు అట్టి నూతన ఆశీర్వాదం అనుగ్రహించాడు. నన్ను గొప్పగా ఆశీర్వదించాడు. నేనెప్పుడూ నా కుటుంబము నాతో ఉండాలి; కుటుంబముగా దేవుని సేవించాలని ఆశించేదాన్ని. ఆ తపన నాలో తీవ్రంగా ఉండేది. దాంట్లో నాకు ఏ అనుమానం ఉండేది కాదు. దేవుడు రాబోవు కాలంలో నూతన కార్యాలు చేస్తాడని విశ్వసించాను. ఒకసారి నేను నా రెండవ కుమారునితో ఇలా మాట్లాడుతున్నాను. అప్పుడు అతను ఇంజనీరింగ్ చదువుచున్నాడు. నేను ప్రసంగము అందించుటకు తయారౌతున్నప్పుడు చదువుకుంటూ నన్ను గమనిస్తున్నాడు. నేను వెంటనే 'ఇప్పుడు నేను తయారై గుడికి వెళ్తున్నాను. ఒకరోజు వస్తుంది. నీవు సిద్ధపడి ప్రజల మధ్యకు వెళ్లి వాక్యము బోధిస్తావు. నేను చేతకాకుండా ఉన్నప్పుడు, నా శరీరం క్షీణించినప్పుడు నిఖిల్ చెరియన్ ఆత్మపూర్ణుడై ప్రజల మధ్యలోకి వస్తాడు' అని అన్నాను. అప్పుడు అతడు నన్ను తేరి చూచాడు గాని విశ్వాసంతో పొందాడు. విశ్వాసపు మాటల్లో జీవము ఉంటుంది. తర్వాత నాకు చాలా ఆశ్చర్యమైంది. మరుసటి వారం నేను పులిపీఠంపై నిలబడి వాక్యం బోధిస్తుంటే అతను వచ్చి కూర్చొని బైబిల్, నోట్స్ తెచ్చుకొని వాక్యం వ్రాసికుంటున్నాడు. నేను ఊహించింది అమలులోకి రావడం నేను చూశాను. మనం ఎప్పుడు మన విశ్వాసాన్ని పొదిగింపజేయాలి. కోడిక్రింద గ్రుడ్లు పొదిగినట్లు వాగ్దానములు నీ హృదయంలో పొదగాలి. 21 రోజుల తర్వాత కోడిపిల్ల గ్రుడ్డునుండి ఎలా బయటకు వస్తుందో అలా నీ విశ్వాసం బయటపడాలి. సమస్తము నూతనంగా చేయి. నా స్థితిగతులన్నీ మార్చు. నీ వాగ్దానాలయందు నేను నమ్మిక యుంచుచున్నాను. నా కుటుంబములో ఉన్న పరిస్థితులను మార్చి నా పరిస్థితులను నూతనముగా క్రమపరచు అని ప్రార్థిస్తూ ఉండాలి.

దేవుని బిడ్డలు అనుక్షణం నూతనత్వము పొందాలి. ప్రభువులో ఉన్న నీవు తప్పకుండా ఎదగాలి; దీవింపబడాలి; నీలో, నీ కుటుంబములో ఆశీర్వాదములు పొందాలి. నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారం అన్ని విషయాల్లో వర్ధిల్లాలి. మేము విశ్వాసులము. 20 సంవత్సరాల క్రితంనుండి గుడిసెలో ఉన్నాము. 20 సంవత్సరాల విశ్వాస జీవితం తర్వాత కూడా అదే గుడిసెలో ఉన్నామంటే నేను నమ్మను. నీవు ప్రభువులో ఉంటే దేవుడు తప్పక నీకు రోజు రోజుకు అభివృద్ధి, పురోగతి, నూతనత్వం అనుగ్రహిస్తాడు. గత సంవత్సర స్థితి ఈ సంవత్సరం ఉండదు. ఈ సంవత్సర స్థితి వచ్చే సంవత్సరం ఉండదు. నీవు ఎదుగుతూ ఉంటావు. ఒక చెట్టుకు క్రొత్త ఆకులు, పువ్వులు, కొమ్మలు, రెమ్మలు, ఫలాలు ఎలా వస్తాయో అలా నీవు అభివృద్ధిలోకి వస్తావు. సమస్తమును ఆయన నూతనంగా చేస్తాడు.

## 90. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును.

- యెషయా 58:8

ఆరోగ్యం, స్వస్థత నీకు శీఘ్రంగా లభిస్తుంది అనే వాగ్దానము నీవు పొందాలంటే దీనికి ఒక షరతు ఉంది. ఆ షరతు పాటిస్తే నీవు ఈ వాగ్దానమును పొందుతావు. ఆ షరతు ఏమిటంటే **"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడినవారిని విడిపించుటయు ప్రతికాడిని విరుగగొట్టుటయు నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా? నీ ఆహారము ఆకలిగొనినవారికి పెట్టుటయు నీ రక్తసంబంధికి ముఖము తప్పింపకుండుటయు దిక్కుమాలిన బీదలను నీయింట చేర్చుకొనుటయు వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము? ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువచుక్క వలె ఉదయించును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీ ముందర నడచును. యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును."**

- యెషయా 58:6-8

స్వస్థత నీకు శీఘ్రంగా రావాలంటే నీవు ఇవన్నీ చేయాలి. అప్పుడే ఈ వాగ్దానము నీలో నెరవేరుతుంది. ఇవి ఏమీ చేయకుంటే స్వస్థత నీకు శీఘ్రంగా (త్వరగా) రాదు. ఒక్క రోజులో పోయే రోగం నిన్ను 6 నెలలు ఈడ్చుకొస్తుంది. పడకనుండి లేవకుండా చేస్తుంది. ఇవన్నీ దేవుని నియమాలు, కట్టడలు. దేవుడు చెప్పినట్టు చేయకుంటే నీవు లోకంలో చాలా బాధలు అనుభవించాల్సి వస్తుంది. నీవు చూపే కనికరం, దయ, జాలి, మంచితనం ఇవన్నీ నీకు ముందుగా నడుస్తాయి. ఇవే నీకు రోగం వచ్చినప్పుడు నిన్ను కాపాడేవి. **"కనికరముగలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు".** - మత్తయి 5:5. మీ తండ్రి కనికరము కలవాడు గనుక మీరు కనికర హృదయులై ఉండాలి. దయగలవారికి ఆయన దయ చూపిస్తాడు. కఠినులయెడల ఆయన వికటముగా ఉంటాడు. దేవుడు కోరిన విధంగా ఉంటే దేవుని బిడ్డలకు స్వస్థత వాగ్దానములంగా శీఘ్రంగా వస్తుంది.

**"బీదలను కటాక్షించువాడు ధన్యుడు ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును. యెహోవా వానిని కాపాడి బ్రదికించును. భూమిమీద వాడు ధన్యుడగును. వాని శత్రువుల యిచ్ఛకు నీవు వానిని అప్పగింపవు. రోగశయ్యమీద యెహోవా వానిని ఆదరించును. రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు."** - కీర్తన 41:1-3 విశ్వాసులకు స్వస్థత వాగ్దానము 'స్వస్థత నీకు శీఘ్రంగా లభించును.

కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన సంఘటన ఇలా ఉంది. క్రొత్తగా వివాహమైన ఓ జంట స్కూటర్‌పై వెళ్తున్నారు. మరో వాహనం వచ్చి వీరిని ఢీ కొట్టింది. క్రొత్త పెళ్లికుమారుడు క్రింద పడితే అతని తలలోని ఓ నరం చిట్లిపోయింది. బయటికి ఎటువంటి గాయం, రక్తంస్రావం ఏమిలేదు. గాని కోమాలోకి వెళ్లిపోయాడు. చాలా రోజులు గాంధీ హాస్పిటల్‌లో ఉన్నాడు. ఆ నూతన వధువు 10 సంవత్సరాలు అతనికి చాకిరీ చేసింది. ఏదో ఒక నరం తెగిపోయి 10 సంవత్సరాలు అతను కోమాలోనే ఉన్నాడు. వట్టి శ్వాస మాత్రం ఉంది. మాట, చూపు ఏమిలేదు. ఆ 10 సంవత్సరాల తర్వాత భర్త చనిపోయాడు. ఇంత దీర్ఘకాలం ఆమె శ్రమపడి చివరికి విధవరాలు అయ్యింది. ఇలాంటి ప్రమాదాలెన్నో లోకంలో ఉన్నాయి. దేవుని బిడ్డలకు ఇలాంటి కీడు రాదు. ఏకీడు నీకు తగలదు. అపాయము నీ యొద్దకు రాదు. ఏదియు నీకు ఎంత మాత్రమును హాని చేయదు. నీవు ఈ వాగ్దానాలన్నీ స్మరిస్తూ ఉండాలి.

జబ్బులు, బాధలు అందరికీ వస్తాయి. నీవు ఒకసారి పెన్, పేపర్ తీసికొని నీ జీవితంలో వచ్చిన రోగాలు వ్రాయి. వచ్చినప్పుడు నీవు మొఱ్ఱపెట్టగా ఎంత త్వరగా పోయినవో వాటినిబట్టి దేవుని స్తుతించు. తలమీదనుండి మేఘాలు వెళ్లిపోయినట్లు నీ రోగాలు నీ మీదనుండి కొట్టుకొని పోలేదా? స్వస్థత నీకు శీఘ్రంగా లభించింది గదా!

నీవు ఏదైనా రోగంతో డాక్టర్ దగ్గరికి వెళ్తే కనీసం 6 నెలలు ట్రీట్‌మెంట్ (చికిత్స) అవసరం అంటాడు. ఎందుకంటే డాక్టర్‌కు డబ్బులు కావాలి. అతనికి ల్యాబ్, స్కానింగ్ సెంటర్ ఉంటే అవసరమైన పరీక్షలన్నీ వ్రాస్తాడు. లేని రోగం తెచ్చిపెడతాడు. నీ రోగం కొద్దిగా పొడిగిస్తాడు. వచ్చినప్పుడు ఇంత అనారోగ్యత లేదు అంటే అది ఎక్కువై మళ్ళీ తగ్గిపోతుందని చెబుతాడు. అలాంటి వారిని నీవు నమ్మవద్దు. దేవుని వాగ్దానాలు పట్టుకో. డబ్బు మూటలను ఆశించే డాక్టర్ దగ్గరికి పోతావా? డాక్టర్ నీ రోగం ఎక్కువ చేసి తక్కువ చేస్తాడట. 6 నెలలు నిన్ను పిండినప్పుడు నీ కష్టార్జితమంతా అతని చేతిలో పెడతావు. అతను ఏ స్వస్థత, ఆశీర్వాదం ఇవ్వలేడు. స్వస్థత నీకు దేవుడే అనుగ్రహించాలి. స్వస్థత, ఆశీర్వాదాలు దేవుని వద్దే ఉన్నాయి. శరీర రోగమైనా, ఆత్మీయ వ్యాధియైనా యేసు గాయములే నిన్ను స్వస్థపరుస్తాయి. ఆయన రక్తమే నీకు రక్షణ నిస్తుంది. కావున నీవు నీ రోగంలో ప్రభువును ఆశ్రయించి శీఘ్రస్వస్థత పొందు.

## 91. నీకొరకు కనిపెట్టువారిలో ఎవడును సిగ్గునొందడు.

- కీర్తన 25:3

ఒకడు దేవుని కోసం కనిపెట్టి, ప్రార్థించి అవమానింపబడ్డాడు; పతనమయ్యాడు, ఓడిపోయాడు, దరిద్రుడయ్యాడు అనేది చరిత్రలో లేదు. ఎవరైనా ఓ వ్యక్తి ప్రార్థించి ప్రార్థించి పాడయ్యాడు; గుడికి వెళ్ళీ వెళ్ళీ నాశనమయ్యాడనేది చూశారా? ప్రపంచ చరిత్రలోనే ఏ వ్యక్తి అలా దేవునికొరకు ఎదురుచూసి సిగ్గుపడినవాడు లేడు. దేవునికొరకు కనిపెట్టుకొనువారిలో ఎవడు సిగ్గునొందడు. సిగ్గు అవమానం దేవుని బిడ్డలకు కలుగదు. నీ నిందను ఆయన రెట్టింపు ఘనతగా మార్చగలడు. ఎక్కడెక్కడ నీవు అవమానం పొందావో అక్కడంతా దేవుడు నీకు రెట్టింపు ఘనతను ఇస్తాడు. ఎక్కడెక్కడ మనుష్యులు నిన్ను తృణీకరించారో అక్కడే దేవుడు నీకు రెట్టింపు అభిమానం, ఖ్యాతి అనుగ్రహిస్తాడు. నిన్ను దూషించినవారే వచ్చి నీ పాదములమీద పడుతారు. నిన్ను తృణీకరించిన వారందరు నీకు దాసులైపోతారు. ఆయనకొరకు కనిపెట్టుకొని ఉంటే నీకు సిగ్గు కలుగదు.

ఆయన మార్గంలో ఉండేవారు పాపము చేయరు. వారు ఆయన ఆజ్ఞలను గైకొంటారు. దేవుని వాగ్దానాలు పొంది ప్రార్థిస్తారు. దేవునియందు విశ్వాసముతో ఉంటారు గనుక వారికి ఎన్నడు తలవంపులు కలుగవు.

ఉదాహరణ: మనము రెండు మొక్కలు తెచ్చి ఒకటి చక్కగా తొట్టిలోని మట్టిలో నాటి మరొకటి తొట్టి వెలుపల పెట్టామనుకుందాము. తొట్టిలోని చెట్టుకు చక్కగా నీరు, ఎరువు వేశాము. రెండవదాన్ని అలాగే వదిలేశాము. ఇప్పుడు వీటి పరిస్థితి గమనిస్తే, భూమికి అంటుకొని ఉన్న చెట్టు నీరు, గాలి, వెలుతురు, ఎరువుపొంది చక్కగా నిటారుగా ఉంటుంది. తొట్టి వెలుపల ఉన్న చెట్టు మొత్తము వాడిపోయి దాని ఆకులన్నీ క్రిందికి వ్రేలబడి ఉంటాయి. అలా దేవునిలో ఉన్న నీవు నిటారుగా ఉంటావు. నీకు ఏ సిగ్గు, అవమానము కలుగదు. నేను నిజమైన ద్రాక్షావల్లిని, మీరు తీగెలు. ఎవరైనా నాయందు నిలిచియున్నయెడల, నా మాటలు మీయందు నిలిచిఉన్నయెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడునని ప్రభువు చెప్పాడు.

**"నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును."**

- యోహాను 15:7

నీవు దేవునిలో నిలిచి ఉండాలనేది ఆయన షరతు. అలా నిలిచినప్పుడు నీవు ఎప్పుడూ, సమస్యల్లోనూ ధైర్యంగా, నిటారుగా, శక్తివంతంగా ఉంటావు. శ్రమల్లో క్రుంగిపోవు. నీవు దేవునికి వెలుపల ఉంటే, నీ వేర్లు ఆయనలో పాదుకోకుండా బయట ఉంటే, దేవునిలో నిలిచిఉండకుంటే తప్పకుండా నీకు క్రుంగుదల, కృశింపు, సిగ్గు, అవమానం కలుగుతుంది. అప్పుడు నీవు నీ తలను పైకి ఎత్తికోలేవు.

కాని ఆయనలో ఉంటే నీ తలపైకెత్తబడి ఉంటుంది. ఏ భయము, సిగ్గు, అవమానము నీకు కలుగదు. అందరూ నీ కుటుంబము పాడౌతుందంటారు గాని దేవునిలో ఉన్న నీకు క్షేమము. నీ కుటుంబము ఏమీ పాడుకాదు. నీ

భార్య లేదా భర్త ఎటూ పోరు, నీ పిల్లలు భద్రంగా ఉంటారు. నీకు ఎన్నడూ అవమానము కలుగదు. నీవు ప్రతిరోజు దేవుని సన్నిధిలో కనిపెడితే నీకు ఎన్నడూ సిగ్గు కలుగదు.

## 92. ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును.

– యెషయా 30:19

**"సీయోనులో యెరూషలేములోనే యొక జనము కాపురముండును. జనమా, నీవిక నేమాత్రము కన్నీళ్లు విడువవు ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును."**

– యెషయా 30:19

నీవు మొఱ్ఱపెట్టగానే నీకు ఉత్తరమిస్తాడు. నీ మాట వినగానే ఆయన నీ ప్రార్థనకు జవాబిస్తాడు.

**నా అనుభవం:** ఒకసారి నా తలలో తీవ్రమైన నొప్పి కలిగింది. నాకు వెంటనే విడుదల అవసరమైంది. ఎందుకంటే ఆ రోజు ఆదివారపు ఆరాధనలో నేను ప్రసంగము చేయాలి. వెంటనే నాకు ఆ తలనొప్పినుండి ఉపశమనం కలుగాలి. అలాగాక నేను నొప్పికొరకు ప్రార్థన చేసి వారమురోజులైనాక దేవుడు నా మొఱ్ఱవింటే ఆ రోజు నేను వాక్యము అందించగలనా? నాకు వెంటనే విడుదల కావాలి. కొన్ని కార్యాలకొరకు నీవు దీర్ఘంగా కనిపెట్టవచ్చు. ఆ ప్రార్థనలకు, మొఱ్ఱలకు దేవుని సమయంలో జవాబులు వస్తాయి. కాని కొన్ని పరిస్థితుల్లో నీకు వెంటనే విడుదల కావాలి. నీ సమస్యనుండి నీవు వెంటనే విడుదల పొందాలి. మనం కొన్నిసార్లు మన స్నేహితులు, బంధువులకు లెటర్స్ వ్రాసినప్పుడు 'వెంటనే ఉత్తరం వ్రాయి' అని వ్రాస్తాము. మరికొన్ని సార్లు 'వీలుంటే ఉత్తరం వ్రాయి' అని అంటాము. అలా మనం మరికొన్ని పరిస్థితుల్లో దేవుడు మనకు వెంటనే జవాబు ఇవ్వాలని కోరుతాము.

**"గాలిని చూచి భయపడి మునిగిపోసాగి – ప్రభువా, నన్ను రక్షించుమని కేకలు వేసెను. వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని – అల్ప విశ్వాసీ, యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను."** – మత్తయి 14:30,32 పేతురు నీళ్లమీద నడుస్తూ మునిగిపోయే సమయంలో ప్రభువా! నన్ను రక్షించుమని ప్రార్థించాడు. వెంటనే ప్రభువు చెయ్యిచాపి అతన్ని దోనెలో నిలబెట్టాడు. వెంటనే సమాధానం ఇచ్చే దేవుని మనం కలిగి ఉన్నాము. నేను నా తలనొప్పిలో ప్రభువుకు ప్రార్థించినప్పుడు నా మాట వినగానే దేవుడు నాకు ఉత్తరమిచ్చాడు. నేను విడుదల పొంది ఆ రోజు ప్రజలకు దేవుని వాక్యము ప్రకటించాను.

ఒక రాత్రి నాకు కల వచ్చింది. దేవుడు చాలా మంచివాడు. నాకు వచ్చే కలలు, దర్శనాలు నా పట్ల నెరవేరుస్తాడు. ఆ కలలో నేను అప్పటి చీఫ్ మినిస్టర్ (సి.ఎం)తో ఎన్నో విషయాలు మాట్లాడుతున్నాను. సంఘమంతా మమ్మల్ని చూస్తున్నారు. మాకు ఒక గుడి కావాలి. మాకు ఇంత స్థలం అవసరం. మేము దేవునిసేవ చేస్తున్నాము అని వివరిస్తే ఆయన వింటూ వ్రాసుకుంటున్నాడు. ఇదేమి కల? రాత్రి చాలాసేపు ఆ కల చూశాను. అది నిజంగా జరిగినట్టుగా ఉంది. అయితే నీకు ఒక సి.ఎం.తో పరిచయం ఉంటే నీ మనవులకు ఏదైనా ఆలస్యం అవుతుందా? వెంట వెంటనే నీ కార్యాలు జరిగిపోతాయి. అంతకన్నా గొప్పది నీవు దేవునితో బంధము కలిగిఉండడం. ప్రార్థనద్వారా రాజాధిరాజు, ప్రభువులకు ప్రభువుతో నీకు సంబంధం ఉన్నప్పుడు ఆయన నీ మాట వినాగానే నీకు జవాబిస్తాడు. నీవు ఎన్నిసార్లు అలాంటి అవకాశాలు, అనుభవాలు ప్రభువు వద్దనుండి పొందావు? అవన్నీ ఓ పుస్తకంలో వ్రాసి పెట్టుకోవాలి. నేను చేసిన ప్రార్థన, వెంటనే దేవుడు ఇచ్చిన జవాబు డైరీలో వ్రాసిపెట్టుకోవడం నా అలవాటు. ఆ డైరీలో నేను చెప్పిన అనుభవ సాక్ష్యం, చాలా భయంకరమైన తలనొప్పితో నేను బాధపడుతుంటే ప్రభువు నన్ను ముట్టి స్వస్థపరిచాడు అనేది కూడా వ్రాసిపెట్టాను. ఆయన చేసిన ఉపకారములలో దేనిని నీవు మరువవద్దు. నీవు నీ ఆత్మీయజీవిత అభివృద్ధికై ఇవన్నీ నేర్చుకోవాలి. ఇవి నీ ఆత్మీయ జీవితానికి ఉపయోగపడే పద్ధతులని ఉపాయములని చెప్పొచ్చు. ఇలా నీవు పొందిన అద్భుతమైన జవాబులను ధ్యానిస్తే దేవుని సన్నిధిలోనుండి అనేక ఆశీర్వాదములను అనుభవిస్తావు. గనుక నీవు దేవుని వాగ్దానములు తెలిసికొని ఉండాలి. నీవు ఎంత తెలిసికుంటే అంత ఆశీర్వదింపబడతావు. తెలిసికోకుంటే నీవేమీ పొందలేవు.

కొన్ని సంవత్సరముల క్రితం నేనొక మిక్సీ కొన్నాను. అప్పుడు బ్యాంక్ ఉద్యోగం, ఇల్లు, పరిచర్యలో బొంగరం తిరిగినట్టే నా జీవితం ఉండేది. నేను మిక్సీ కొన్నాను గాని దాని టర్మ్స్ అండ్ కండీషన్స్, ఉపయోగించే పద్ధతి ఏమీ చదవలేదు. దాన్ని ఎలా వాడాలి; కొన్నిసార్లు మధ్యలో ఆగిపోతే ఏం చెయ్యాలి? ఇవన్నీ చదవడానికి నాకు సమయం లేదు. దాని ప్రికాషన్స్ ఏమీ చదవకుండా ఆ పుస్తకం మూలపడేసి మిక్సీని వాడుతూ పోయాను. ఒకరోజు ఆఫీసునుండి వచ్చాను. మరుసటిరోజు పిల్లలకు టిఫిన్ (దోసెలు) చేసివ్వాలి. ఆ మిశ్రమం రుబ్బడానికి మిక్సీలో వేసి స్విచ్ ఆన్ చేసినప్పుడు పెద్ద శబ్దం వచ్చింది గాని లోపల ఒక్క గింజ కూడా నలుగలేదు. నాకు టెన్షన్ వచ్చేసింది. ఆ మిక్సీ తీసికెళ్లి రిపేర్ దగ్గర సరిచేయిస్తేనే మరునాడు పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ రెడీ అవుతుంది. నేను ఆఫీసుకు వెళ్లొచ్చు. అన్ని కార్యాలు సక్రమంగా జరుగుతాయి. అప్పుడు నేను దాన్ని కింద మీద చూసినప్పుడు నా వల్ల ఏమీ కాలేదు. చివరికి దాని గూర్చి నాకేమి అర్థం అవుతుందని రిక్షా పిలిచి అందులో మిక్సీ పెట్టుకొని రిపేర్ షాప్‌కు వెళ్లి చూపించాను. అతను బాగా తెలిసికున్నాడు. ఈమె ఇన్‌స్ట్రక్షన్స్ ఏమీ చదవలేదు. గనుకనే క్రొత్త మిక్సీ పట్టుకొని నాదగ్గరికి వచ్చిందని అర్థం చేసికున్నాడు. సరే అమ్మా! 15 నిమిషాలు అవుతుంది. అంతలోపు మీరు ఏదైనా మార్కెట్‌కు వెళ్లిరండి అన్నాడు. నేను సరేనని కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. నేను అటు వెళ్లి వచ్చేలోగా ఆ..., బాగైపోయిందమ్మా అని మిక్సీ నా చేతిలో పెట్టాడు. ఏమైందని అడిగితే కొద్దిగా డిఫెక్ట్ ఉంది అని అధికంగా డబ్బులు వసూలు చేశాడు. నేను మరల రిక్షాలో ఇంటికి వచ్చాక ఎందుకైనా మంచిదని ఇన్‌స్ట్రక్షన్స్ చదివితే మిక్సీ క్రింద ఒక రెడ్ బటన్ నొక్కాలని ఉంది. అది ముందే చదివి ఉంటే నాకు ఆ తంటా ఉండేదా? అనవసరంగా టైం, మనీ, ఎనర్జీ వృధా చేశాననిపించింది. ఆ విషయం ఈ సందర్భంలో పరిశుద్ధాత్మ దేవుడు గుర్తుచేశాడు. దేవుని వాక్యాలు మనం చదవకుంటే, దేవుని వాగ్దానాలు స్వతంత్రించుకోకుంటే, దాని షరతు తెలిసికోకుంటే; దేవుని స్తుతించడం నేర్చుకోకుంటే మన జీవితం ప్రయాసం, దుఃఖం, ధనవ్యయం, అంగలార్పుతో గడుస్తుంది. సాధారణమైన విషయం తెలియనందువలన సమయమంతా వృధా అయ్యింది. అలా సాతానుడు మనకు కుచ్చుటోపి పెడతాడు. అప్పుడు పరిస్థితి చిన్నదైనా మనం క్రింద మీద అవుతాం. వాక్యము విను, వాగ్దానము చూడు, ప్రార్థించు, స్తుతించు అనే వాటిని మనం త్రోసివేస్తాము. నీకు కావల్సిన ఇన్‌స్ట్రక్షన్స్ అన్నీ పరిశుద్ధ గ్రంథంలో ఉన్నాయి. ఏ పరిస్థితిలో ఏమి చేయాలి? ఏ వాగ్దానాన్ని స్వతంత్రించుకోవాలి? దేవుని ఎలా స్తుతించాలి? ఏ పరిస్థితిలో ఏ విధంగా ప్రవర్తించాలో దేవుని వాక్యం అనుక్షణం నీకు బోధిస్తుంది. దివారాత్రము దేవుని వాక్యము ధ్యానించువాడు ధన్యుడు. వాడు నీటి కాలువయోరను నాటబడినదై ఆకువాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె ఉంటాడు. ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిస్తాడు. నీవు ఆయనలో ఉంటే నీకు ఒక విశ్వాసం ఉంటుంది. నీ విశ్వాసంలో నీవు ఎదుగుతూ ఉన్నకొలది నీకు దేవునితో సంబంధం ఎక్కువైపోతుంది. నీవు దీర్ఘంగా ఆయన సన్నిధిలో మొఱ్ఱపెట్టే అవకాశం లభిస్తుంది. కొన్ని సందర్భాల్లో సమయం లేనప్పుడు ప్రభువా! అన్నప్పుడు ఆయన వెంటనే ఉత్తరమిస్తాడు. అలాంటి అవకాశాలు మన జీవితంలో ఎన్నో ఉంటాయి. ప్రభువా! నాకు సహాయం దయచేయి అని ప్రార్థించగా.. నీ మాట వినగానే జవాబు ఇచ్చే దేవుడు నీకు ఉన్నాడు. ఆయనే మారని నీ నేస్తం. సి.ఎం. తో నీకు ఎంత సంబంధం ఉన్నా గవర్నమెంట్ మారిపోతే ఆయన మాటకు విలువ ఉండదు. కాని దేవుడు మనకు నిరంతరం రాజై మనల్ని పరిపాలిస్తాడు. ఆయనే మన ఆశ. నీ సమస్యలో నీ మాట వినగానే ఆయన నీకు ఉత్తరం ఇస్తాడు.

- సశేషం

# దేవుని వెయ్యి ఆదేశములు

ధారావాహిక

## 100. "మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో ఆలాగుననే మీరును వారికి చేయుడి." - మత్తయి 7:12

యేసు ప్రభువు చెప్పిన మాటలను మహాత్మగాంధీ, ఇతర గొప్ప వ్యక్తులు ఎత్తిచెబుతారు. కాని ఇది వారు చెప్పింది కాదు. యేసు ప్రభువు చెప్పిన గొప్ప సత్యము. మనుష్యులు మీ కొరకు ప్రార్థించాలని ఆశిస్తే మీరు వారికొరకు ప్రార్థించాలి. అందరూ నన్ను పట్టించుకోవాలి, ప్రేమించాలి, గౌరవించాలి అంటే నీవు వారికి అలాగే చేయాలి. నీవు ఎవర్నీ లెక్కబెట్ట కుండ ఇతరులు నిన్ను లెక్కబెట్టాలంటే అన్యాయము. నీవు మనుష్యులను ఘనపరచినప్పుడు, గౌరవించినప్పుడు, ప్రేమించినప్పుడు అదే కొలతతో అవి నీయొద్దకు తిరిగి వస్తాయి. నేను కొన్ని సంవత్సరముల క్రితము 'గోల్కొండ పోర్ట్'కు వెళ్లాను. క్రిందనుండి గట్టిగా కేక వేయమన్నారు. ఎంత కేక వేస్తే అంతకన్నా ఎక్కువగా ఆ కేక తిరిగి ప్రతిధ్వనించింది. నీవు ఏదైనా లోకానికి అందిస్తే అది ఎన్నో రెట్లుగా తిరిగి నీయొద్దకు వస్తుంది. ప్రేమను పంచితే ప్రేమ, ద్వేషమును పంచితే ద్వేషము పొందుతావు. నీకు ఇతరులు ఎలాగు చేయాలని ఆశిస్తున్నావో నీవు అలాగు వారికి చేయాలి. దీన్ని గోల్డెన్ రూల్ అని అంటారు. ప్రతిఒక్కరు దీనిని అనుసరించాలి.

సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ Assisi అనే అతను గొప్ప దైవజనుడు. దేవునికి దగ్గరగా జీవించేవాడు. ప్రార్థనాపరుడు. ఆయన ఎప్పుడూ...

1) **'లార్డ్! యు మేక్ మి యన్ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ పీస్'** అని ప్రార్థించేవాడట. నన్ను సమాధానమునకు సాధనముగా చేయమని అర్థము. నిన్ను చూడగానే నీవు మాట్లాడగానే ఇతరులకు సమాధానము కలగాలి.

2) **'వేర్ దేర్ ఈస్ హేట్రేడ్, లెట్ మి షో లవ్'** నాకు ప్రేమ కావాలి. నన్ను ప్రజలు ప్రేమించాలని ఆశ ఉంది. కాబట్టి ఎక్కడెక్కడ ద్వేషము ఉందో అక్కడక్కడ ప్రేమను విత్తాలని అంటున్నాడు. కొన్ని సార్లు ఇద్దరు వ్యక్తులు కలహించుకొంటారు. దేవుని వాక్యము తెలియని వ్యక్తి అయితే నిప్పుకు ఆజ్యము పోసినట్టు కలహాన్ని రేపుతాడు. అది ఎక్కువగా రగులుకుంటుంది. **"సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు."** - మత్తయి 5:9. దేవుని వాక్యము తెలిసినవారు అక్కడకు వెళ్లి ద్వేషమును విత్తరు, కొండెములు చెప్పరు, ఒకరి పక్షంగా ఉండి మాట్లాడరు. ఇద్దరిని సముదాయించి నీతిని జరిగిస్తారు. ద్వేషానికి బదులుగా ప్రేమను, సమాధానమును విత్తుతారు.

3) **'వేర్ దేర్ ఈస్ ఇన్జురీ, లెట్ మి షో పార్డన్'.** ఎక్కడైతే గాయపడిన వారున్నారో అక్కడ నేను వారి గాయములను కట్టాలని అంటున్నాడు. నీ శరీరంలో గాయమైనప్పుడు ఎవరైనా వచ్చి గాయాన్ని కడితే బాగుండు అని అనుకుంటావు. కావున ఎవరైనా గాయపడినప్పుడు నీవు వెళ్లి కట్టుకట్టాలి. ఎక్కడ, ఎవరు గాయాల్లో ఉన్నారో అక్కడ నేను వారి గాయములను కట్టే రీతిగా వాడుకొనమని ప్రార్థిస్తున్నాడు.

4) **'వేర్ దేర్ ఈస్ డౌట్, లెట్ మి షో ఫెయిత్'.** ఎక్కడైతే అవిశ్వాసము ఉందో అక్కడ విశ్వాసమును విత్తాలి. కొందరు పురుషులకు ఎప్పుడూ భార్యమీద అనుమానం. అప్పుడు నీవు తోటి సహోదరి, సహోదరునిగా అతనితో అనుమానం పోయి విశ్వాసం వచ్చేరీతిగా మాట్లాడాలి. ఒకసారి ఒక సహోదరి ఫిల్మ్‌నగర్ నుండి ఫోన్ చేసి ఒక రోజు తన భర్త ఇంటికి రాలేదు అని చెప్పి భర్తని అనుమానిస్తుంది. ఆమెకు అనుమానమే పెనుభూతమై పోయింది. **'నేను దేనికి బహుగా భయపడితినో అదే నా మీదికి వచ్చింది'** అని యోబు భక్తుడు చెప్పాడు. భయము అన్నింటికన్నా పెద్ద పాపం. కావున భయపడవద్దు. రేపు ఎలా? పిల్లలెలా? భర్త ఎలా? అని భయపడితే ఆ భయమే నీ మీదికి వస్తుంది. దేవుడు భయపడేవారిని ప్రేమించడు. విశ్వాసముంచేవారిని ప్రేమిస్తాడు. నీకు దేవునిలో విశ్వాసము కావాలంటే ఇతరులతో విశ్వాసపు మాటలే పలకాలి.

గుండెపోటుతో ఎవరైనా నీ దగ్గరికి వస్తే యేసయ్య ఉన్న గుండెకు అటాక్ రాదు. దేవుడు నిన్ను బాగుచేస్తాడు. ఆయన పరమ వైద్యుడు. దేవుని రక్తము పరమౌషధం. ఆయన నిన్ను స్వస్థపరుస్తాడు అని దేవుని పక్షమందుండి మాట్లాడాలి. దేవుడు ఆ మాటలకు ముద్రవేస్తాడు. అలాకాకుండా నీ పని అయిపోయింది. మొన్నొకడు మా ఇంటిదగ్గర ఇలానే చనిపోయాడు అని చెబితే వారి విశ్వాసం పోయి, అప్పుడే చతికిలబడి పోతారు. కావున అనుమానం, అవిశ్వాసం, నిరాశ ఉన్న దగ్గర విశ్వాసమును విత్తాలి. ఏ కీడు, అపాయం నీ యొద్దకురాదు. ఆయన పొందిన దెబ్బలచేత నీకు స్వస్థత కలుగుతుంది. అని చెప్పాలి. నాలుగు లక్షల అప్పులో కూరుకుపోయిన ఒకరు నీ దగ్గరకు వస్తే క్రుంగిన వారిని దేవుడు లేవనెత్తుతాడు. మన దేవుడు శ్రీమంతుడు. దేవునికి నాలుగు లక్షల అప్పుతీర్చడం పెద్ద పనికాదు. ఆకాశం, భూమిని సృజించిన దేవుడు. నోటి ఊపిరిచేత సమస్తాన్ని సృజించాడు. శూన్యంలో ఆకారం కలుగజేశాడు. భూమికి పునాదులు వేశాడు. ఆకాశాన్ని వ్యాపింపజేశాడు. నీ కుటుంబాన్ని చెల్లాచెదరు చేయడు. నీ అప్పులు తీరిపోతాయి అని విశ్వాసపు మాటలే పలకాలి. అప్పుడు వారికి సంతోషం, ఆనందం కలుగుతుంది. ఒకతను అప్పుల బాధతో గుడికి వచ్చి ఆత్మహత్య చేసుకుంటాను అని చెప్పాడు. దేవుడు నీ పక్షమందుంటే నీకు విరోధి ఎవరు? నీ లక్షల అప్పు తొందరగా తీరిపోతుంది. దానియేలును సింహపు బోనులో వేసినప్పుడు దేవుడు సింహముల నోళ్లను మూయించాడు. అలాగే అప్పులవారి నోళ్లను మూసేస్తాడు అని చెప్పి ప్రార్థించాను. దేవుని సేవకురాలి మాటను రూఢీపర్చి నిజంగానే వారినోళ్లను మూయించాడు. వారు ఇతనినేమీ అనలేదట. పైగా ఇతనికి ఉద్యోగము లేదని 50 కిలోల బియ్యము తెచ్చిచ్చారట. నీకు ఎప్పుడు కుదిరితే అప్పుడే ఇవ్వమని చెప్పారట. నీవు లోకానికి వెలుగైయున్నావు కాబట్టి విశ్వాసపు మాటలే పలకాలి.

ఒకసారి ఒక సహోదరి నాకు 30 పేజీల లెటర్ వ్రాసింది. వారి

కుటుంబము విడిపోయింది. ఆమె టీచర్. ఆమె భర్త అడ్వకేట్. వారికి పిల్లలు లేరు. ఒకామె న్యాయం కోసం వచ్చి ప్రేమ వ్యవహారం నడిపి భర్తనే తీసుకొని వెళ్లిపోయింది. ఆ పెద్ద భవనంలో ఒంటరిదైపోయింది. నేను చనిపోతాను. ఇదే నా ఆఖరి రోజు అని ఆ లెటర్‌లో వ్రాసింది. నేను దాన్ని చదివినప్పుడు రాత్రి 1 గంట అవుతుంది. మోకరించి కన్నీటితో ప్రార్థించాను. ఉదయం 5 గంటలకు పరుగెత్తుకొని పోయి విశ్వాసంతో తలుపుతట్టాను. ఆమె హుస్సేన్‌సాగర్ వరకు వెళ్లాను కాని ఒక శక్తి నన్ను లాగితే ఇంటికొచ్చిపడ్డాను. ఆదరణ వచ్చింది. ఇక చనిపోను అని చెప్పింది. 2 గంటలు ఆమెతో దేవుని మాటలు పంచుకొని ధైర్యపరచాను. ఆ రోజు సాయంత్రము మీటింగ్ అయిపోయాక ఆమె ముఖం చూస్తే మరీ నీరసించి పోయింది. ప్రక్కన కూర్చున్న సహ విశ్వాసి పోయినవాడు ఏమివస్తాడు? అని అన్నదట. నా ప్రయాసమంతా వృధా అయిపోయింది. ఆమెను తిరిగి కట్టడానికి 3 గంటలు పట్టింది. ఒక్కనోటి మాటతో ఎన్నో నాశనకరమైన కార్యాలు జరుగుతాయి. ఇలాంటి కార్యాలు విశ్వాసులు చెయ్యకూడదు.

5) **'వేర్ దేర్ ఈజ్ డిసపాయింట్‌మెంట్, లెట్ మి షో హోప్'.** నిరాశ ఉన్నదగ్గర నిరీక్షణగా మారాలని అంటున్నాడు.

6) **'వేర్ దేర్ ఈస్ డార్క్‌నెస్, లెట్ మి షో లైట్'.** చీకటి, అంధకారం ఉన్నచోట వెలుగును వెదజల్లాలని చెబుతున్నాడు.

7) **'వేర్ దేర్ ఈస్ సాడ్‌నెస్, లెట్‌మి షో జాయ్'.** ఎక్కడ దుఃఖం, బాధ ఉంటుందో అక్కడ సంతోషంగా మారాలని ప్రార్థిస్తున్నాడు. తోటి సహోదరి, సహోదరుడు ముఖం మాడ్చుకొని నొసటిమీద కుచ్చులతో ఉంటే ఎందుకిలా నీరసంగా ఉన్నారు. ఏమీ భయపడకండి. మన దేవుడు గొప్పవాడు. నేను మీ కొరకు ప్రార్థిస్తాను అని చెప్పాలి. అప్పుడు వారెంతో సంతోషిస్తారు. వెంటనే ప్రభువు ప్రేమ నీలోనుండి వారికి ప్రవహిస్తుంది.

ఎవరో నన్ను ఆదరించాలని వేడుకోను. నేనే ఇతరులకు ఆదరణ అనుగ్రహించాలి. ఎవరో నన్ను అర్థం చేసికోవాలని కాక నేనే అందరినీ అర్థం చేసికోవాలని ప్రార్థిస్తున్నాడు. అందరూ ఎవరూ నన్ను అర్థం చేసికోరు అని అనుకుంటారు. మొదట నీకు నీవే అర్థం కావు. కావున ఇతరులు నిన్ను అర్థము చేసుకోవాలనే ప్రయత్నాలన్నీ మాని నీవే ఇతరులను అర్థం చేసుకునే స్థాయికి ఎదగాలి. ప్రేమించబడాలని అందరికి ఇష్టమే. సహోదర, సహోదరి, తల్లి, తండ్రి, భార్య, భర్త ప్రేమ కావాలని ఆశపడుతారు. పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము. ఎవరో నాకు ఇవ్వాలని ఆశపడేదాని కన్నా నేనే ఇతరులకు ఇవ్వాలని. ఒకరు నన్ను క్షమించాలని అనుకునే దానికన్నా పెద్ద మనుస్సుతో నేనే ఇతరులను క్షమించాలని ప్రార్థిస్తున్నాడు. గోధుమగింజ భూమిలో పడి మరణిస్తేగాని ఇతరులకొరకు ఫలించదు. కావున నీలో ఉన్న స్వార్థము, స్వనీతి చచ్చిపోతే నీవు ఇతరులకొరకు బ్రతుకుతావు.

**"నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించు వాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు."** - గలతీ 2:20. కాబట్టి మనుష్యులు ఏమి చేయాలని కోరుతున్నావో నీవు వారికి అలాగే చేయాలి.

## యు.పి.ఎఫ్. వెకేషన్ బైబిల్ స్కూల్ (వి.బి.ఎస్.)

యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో 24 ఏప్రిల్ 2016, ఆదివారము నుండి 3 మే 2016 మంగళవారము వరకు ఉ॥ 7 గం॥ల నుండి ఉ॥ 10 గం॥ల వరకు 10 రోజుల వి.బి.ఎస్. కార్యక్రమము రాంనగర్ ఆలయంలో జయకరంగా జరిగింది. **'మన అందమైన భూమి'** అనే అంశముపై చిన్నపిల్లల మధ్య పరిచర్య చేసి 10 మంది ప్రముఖులు చక్కని ఆత్మీయ పాఠములు బోధించారు. చక్కని పాటలు, ఆటలు, పెయింటింగ్, రోల్‌ప్లే, క్విజ్, పజిల్ మొదలైన పోటీల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పప్పెట్ షో చూసి ఎంతో ఆనందించారు. 2 మే 2016, సోమవారము ప్రేమ విందు ఏర్పాటు చేయబడింది.

3 మే 2016, మంగళవారము సాయంత్రము రాంనగర్ ఆలయంలో వి.బి.ఎస్. వ్యాలిడిక్టరీ ఫంక్షన్ జయకరంగా జరిగింది. బ్రదర్ ప్రేమ్ పప్పెట్ షో, పాస్టర్ సైలస్ వాక్య పరిచర్య చేశారు. బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. అమ్మగారు పిల్లలను ప్రోత్సహించి వారి కాపుదలకొరకు ప్రార్థించారు. మంచి వాతావరణ పరిస్థితులు, సకల విధములైన అవసరతలు తీర్చిన దేవునికి సమస్త ఘనత, మహిమ చెల్లును గాక!

## యు.పి.ఎఫ్. వెకేషన్ బైబిల్ కాలేజి (వి.బి.సి.)

యు.పి.ఎఫ్. ఆధ్వర్యంలో 9 మే 2016, సోమవారము నుండి 13 మే 2016, శుక్రవారము వరకు 5 రోజుల వి.బి.సి. కార్యక్రమము ఉ॥ 7 గం॥ల నుండి ఉ॥ 10:30 ని॥ల వరకు రాంనగర్ ఆలయంలో జయకరంగా జరిగింది. 'యూత్ ఫర్ ద ట్రూత్' వ్యవస్థాపక డాక్టర్స్ బృందం ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించి **"గోడ కట్టుచు వచ్చెను."** - నెహెమ్యా 4:18 అనే అంశముపై యౌవనస్థులకు చక్కని ఆత్మీయ బోధ చేశారు. చక్కని ఆరాధన, గేమ్స్, క్విజ్, ప్రాజెక్ట్స్‌లో యౌవనస్థులు ఉత్సాహముగా పాల్గొన్నారు. 13 మే 2016, శుక్రవారమున ప్రేమ విందు ఏర్పాటు చేయబడింది. 22.05. 2016, సాయంత్రం యూత్ సండేలో వి.బి.సి. వ్యాలిడిక్టరీ ఫంక్షన్ ఉస్మానియా గార్డెన్‌లో జయకరంగా జరిగింది. బ్రదర్ చెరియన్ గారు, అమ్మగారు, డా॥ శ్యాంసన్ గారు యౌవనస్థులకు బహుమతులు అందజేశారు. డా॥ శ్యాంసన్ గారు 'యౌవనస్థుల చుట్టు ఆత్మీయగోడ కట్టబడాలి' అనే అంశముపై ప్రసంగం చేశారు. మంచి వాతావరణ పరిస్థితులు, సకల విధములైన అవసరతలు తీర్చిన దేవునికి సమస్త ఘనత, మహిమ చెల్లును గాక!

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. రమాదేవి :** నేను యు.పి.ఎఫ్. కి వచ్చి ఆత్మీయంగా బలపడ్డాను. నాకు ముగ్గురు కుమారులు. రెండో బాబు సరిగా చదివేవాడు కాదు. పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ అంటే నేను చాలా భయపడేదాన్ని. స్కూలు నోటీసు బోర్డులో - బాగా చదివే పిల్లల ఫొటోలు చూసి మా బాబు కూడా అలా ఉండాలని ఆశించి ప్రార్థన చేశాను. మా బాబు నారాయణ స్కూలులో చదువుతున్నాడు. స్కూలులో జరిగిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో బాబు పాల్గొన్నప్పుడు అతనికి దేవుని కృపనుబట్టి గోల్డు మెడల్ వచ్చింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**2. గున్నాల బాలకృష్ణ, ముషీరాబాద్:** నేను నా భార్యద్వారా యు.పి.ఎఫ్. సంఘానికి నడిపింపబడ్డాను. నేను ల్యాండ్ కాంట్రాక్టు చేసేవాణ్ణి. అందులో 80 లక్షల రూపాయల వరకు నష్టపోయాను. అమ్మగారి ప్రార్థనద్వారా దేవునిలోనికి వచ్చాను. నేను బిహారు, ఝార్ఖండ్ వంటి ఇతర రాష్ట్రాల్లో ఉండడంవల్ల బాప్తిస్మం వాయిదా వేస్తూ వచ్చాను. క్రైస్తవులంటే తక్కువ కులానికి చెందినవారని అనుకునేవాణ్ణి. దానధర్మాలు చెయ్యటమంటే ఇష్టం. తర్వాత అన్నీ వదిలేశాను. దేవుని నమ్మి ప్రార్థన చేస్తే మేలు జరుగుతుందని విశ్వసించి బాప్తిస్మము తీసికోవాలని నిర్ణయించుకున్నాను. పది సంవత్సరాలుగా యు.పి.ఎఫ్. కి వస్తూ ఎన్నో అద్భుతాలు పొందాను. ఇరవై సంవత్సరాలుగా దేవుని ఎరిగినప్పటికీ, యు.పి.ఎఫ్.కి వచ్చాకే దేవునిపై పూర్తి అవగాహన కలిగింది. నేను ఎనభై ఏడువేల రూపాయలు సంపాదిస్తూ ఇరవై వేల దాకా ఖర్చు చేసేవాణ్ణి. క్రిస్మస్ పండగ వస్తే స్నేహితుల త్రాగుడు, తిండి చూసి ఇదేనా క్రిస్మస్ అనుకునేవాణ్ణి. నేను కమ్యూనిస్టుని. సేవా దృక్పథం కూడా ఉంది. డబ్బు మితిలేకుండా ఖర్చు చేసేవాణ్ణి. దేవుణ్ణి నమ్మాక అన్నిటినుండి విడిపింపబడ్డాను. అమ్మగారు సంఘంలో బాప్తిస్మం గూర్చి ప్రకటించినప్పుడు నేను ప్రభువు నామాన్ని ఒప్పుకొని 15.01.2016 న బాప్తిస్మం పొందాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**3. సలోని:** నాకు యూట్రస్‌లో గడ్డ వచ్చింది. హాస్పిటల్లో పరీక్షలు చేయిస్తే ఆపరేషన్ చేయాలని చెప్పారు. 17.1.2016 న హాస్పిటల్లో అడ్మిట్ అవ్వమన్నారు. అమ్మగారితో ప్రార్థన చేయించుకొని హాస్పిటల్లో అడ్మిట్ అయినప్పుడు ఆపరేషన్ అవసరం లేదని ఆరు నెలలకు మందులిచ్చారు. అమ్మగారి ప్రార్థనవల్ల దేవుడు నా జీవితంలో ఎంతో గొప్ప కార్యం చేశాడు. దేవునికి స్తోత్రములు అమ్మగారికి నా వందనములు.

**4. ప్రిస్కిల్లా:** నేను టెక్ మహీంద్రలో ఉద్యోగం చేస్తున్నాను. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నా పని బాగా చేస్తున్నాను. నాపై అధికారి నీవు పని చేయట్లేదు అని తిట్టారు. అమ్మకి, అక్కకి విషయం చెప్పి బాధపడ్డాను. మరుసటి దినం అదివారం యు.పి.ఎఫ్. సంఘానికి వెళ్లి వాగ్దానం తీసికున్నప్పుడు "నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదించెదను" అని వచ్చింది. అమ్మ గారితో ప్రార్థన చేయించుకున్నప్పుడు దేవుడు నిన్ను గొప్పగా దీవిస్తాడు అని చెప్పారు. నేను కూడా ప్రతి రోజు ఆఫీసులో ప్రార్థన చేసికొని పని ప్రారంభిస్తాను. సోమవారం ఆఫీసుకి వెళ్లినప్పుడు నా పై అధికారి -నీవు పని బాగా చేస్తున్నావు అని మెచ్చుకున్నాడు. అప్పటి నుండి నాలుగు నెలలలో నా జీతము కూడా పెంచారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**5. స్వరూప:** నా భర్త రెండువారాలు రక్తపు వాంతులతో బాధపడ్డాడు. బి.పి. బాగా తగ్గిపోయింది. హాస్పిటల్‌కి తీసికెళ్తే ఐ.సి.యు.లో ఉంచారు. బ్రతకడం చాలా కష్టమని వైద్యులు చెప్పారు. అమ్మగారిని ప్రార్థన సహాయం కోరినప్పుడు నేను నీకొరకు ప్రార్థిస్తుంటాను ధైర్యముగా ఉండు అని చెప్పారు. ఆ మాట ద్వారా నేనెంతో ధైర్యంగా ఉన్నాను. సంఘములో నాకొరకు ప్రార్థించారు. అమ్మగారు యు.పి.ఎఫ్. నుండి ఒక పాస్టరుగారిని ప్రార్థన చెయ్యటానికి పంపించారు. దేవుడు నా భర్తకి సంపూర్ణ స్వస్థతనిచ్చాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**6. కుమారి, ఉప్పల్:** 2009 వ సంవత్సరం నుండి నేను యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. 7-2-2016 న ఉప్పల్ స్టేడియం వద్ద యాక్సిడెంట్ అయి బైకు పై నుండి బోర్ల పడిపోయాను. మోకాలికి తలకి దెబ్బతగిలింది. మెడికల్ షాపుకి వెళ్లి మాత్రలు తీసికొని మరుసటి రోజు హాస్పిటల్‌కి వెళ్లాను. డాక్టరు స్కానింగ్ అవసరం లేదని మాత్రలు ఇచ్చారు. ఘోర ప్రమాదం నుండి తప్పించిన దేవునికి స్తోత్రములు. నేను రుణ బాధలో ఉన్నప్పుడు అమ్మగారు నాకొరకు ప్రార్థించి దేవుడు నీ రుణబాధలు కొట్టివేస్తాడు అని చెప్పారు. నేను కూడా నాకు రుణం ఇచ్చిన వ్యక్తి పేరు ప్రార్థనలో పెట్టి ఎఱ్ఱ సముద్రంలాగా ఉన్న ఈ అప్పును కొట్టి వేయుమని ప్రార్థించాను. నా భర్త బ్యాంకులో పని చేస్తున్నాడు. ఎంతో కాలంగా ఉద్యోగులకు ఇవ్వవలసిన డబ్బు ఇప్పుడు విడుదల చేశారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**7. మేరీ, డోర్నకల్:** మా ఇద్దరు కుమార్తెలు హైదరాబాదులో ఉన్నారు. వారికిద్దరికీ ఇద్దరు చిన్న పాపలు. అందువల్ల నేను హైదరాబాదులో ఉంటున్నాను. పది సంవత్సరాలనుండి నన్ను అమ్మగారు ఆధ్యాత్మికంగా ఎదిగింపజేశారు. 2014 వ సంవత్సరం చివరిలో మేము ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి లక్ష రూపాయల చిట్టి వేశాము. 2015 ఆగస్టు నెలలో యు.పి.ఎఫ్. కి వచ్చి ప్రార్థన చేశాము. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపం ఇచ్చాము. మార్గము చూపమని దేవుని అడిగినప్పుడు అనుకున్నదానికన్న ఎక్కువ వచ్చేటట్లు కృప చూపాడు. మరుసటి రోజే మాకు ఇచ్చారు. 29-9-2015న మా నాన్న ఆరోగ్యం చాలా క్లిష్టంగా మారింది. ఊపిరి అందక స్పృహ కోల్పోయాడు. ఆక్సిజన్ ఇచ్చారు. అది అందట్లేదని వెంటిలేటర్ పై ఉంచారు. డాక్టర్లు - బ్రతికే ఆశ లేదన్నారు. పేపర్లపై సంతకాలు తీసికున్నారు. 30-9-2015న సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపం ఇచ్చాము. రాత్రంతా ప్రార్థన చేశాము. దానివల్ల మా నాన్న కోలుకున్నాడు. డాక్టర్లు - ఏ ప్రమాదం లేదు క్షేమస్థితికి వచ్చాడు అన్నారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**8. పి. మరియమ్మ, సఫిల్‌గూడ:** నా చిన్న కుమారుని కుమారునికి లంగ్ ఇన్ఫెక్షన్ వచ్చింది. 26-8-2015న సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థన విన్నపం ఇచ్చాను. సంఘ ప్రార్థనలవలన దేవుడు బాబుని సంపూర్ణంగా స్వస్థపరచాడు. మరియు నాకు తరచు కండ్లు తిరుగుతున్నాయి. మెడమీద వాపు ఉంది. దాని వల్లనే కళ్లు తిరుగుతున్నాయని ఫిజియోథెరపీ చేయించమన్నారు. నేను యు.పి.ఎఫ్.లో ప్రార్థన విన్నపం ఇచ్చాను. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో అమ్మగారు ప్రార్థన విన్నపం కార్డులపై చెయ్యిపెట్టి ప్రార్థిస్తుంటే నేను నమ్మకముంచాను. ఇప్పటివరకు (28-10-2015) దేవుడు తన కృపనుబట్టి కాపాడాడు. కళ్లు తిరగడం తగ్గిపోయింది. మెడపై వాపు కూడా లేదు. నన్ను సంపూర్ణంగా స్వస్థపరచిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**9. కవిత, కిరణ్:** మాకు 2007 లో వివాహమైంది. రెండు సార్లు గర్భస్రావమైంది. 2014 లో జరిగిన సిలువ ధ్యానాల్లో పాల్గొని ప్రార్థించుకొని వెళ్లాము. దేవుడు అద్భుతకార్యం చేశాడు. నా గర్భం తొమ్మిది నెలలు కాపాడి 4-4-2015న ఆరోగ్యకరమైన అందమైన మగ శిశువును అనుగ్రహించాడు. దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**10. భారతి విజయకుమార్ :** మాకు వివాహమైన ఏడు సంవత్సరాల వరకు సంతానం కలుగలేదు. మేము అమ్మగారి దగ్గరకు వచ్చి ప్రార్థన చేయించుకున్నాక దేవుడు నాకు గర్భఫలం అనుగ్రహించాడు. ఏడో నెలలోనే అత్యవసర శస్త్ర చికిత్స చేసి పాపను తీశారు. 50 శాతం మాత్రమే బ్రతికే అవకాశం ఉందని చెప్పారు. అప్పుడు మేము మాకు తెలిసిన డాక్టర్‌కి చూపిస్తే 30 శాతం మాత్రమే బ్రతికే అవకాశం ఉందని చెప్పారు. మాకేమి చెయ్యాలో పాలుపోవుట లేదు. అమ్మగారికి చెబితే భారంగా ప్రార్థించి ధైర్యం చెప్పారు. ప్రార్థన గోపురంలో ప్రార్థన చేయించాము. దేవుడు తన కృప చూపి అద్భుతకార్యం చేసి పాపను క్షేమంగా మాకు అనుగ్రహించాడు. యేసుప్రభువే మా జీవితంలో

ఈ అద్భుతకార్యం జరిగించాడు. 13-2-2016 న అమ్మగారు ప్రార్థించి మా పాపకి బ్యూల అనందిత అని నామకరణం చేశారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**11. జెస్సి ఆంథోని, కార్ఖానా**: 2016, జనవరి నెలలో నేను దగ్గు, ఇన్ఫెక్షన్‌తో బాధపడ్డాను. ఏమితిన్నా దగ్గు వస్తోంది. వాంతి అవుతోంది. 23-1-2016 న యు.పి.ఎఫ్. కృతజ్ఞత కూడికలో పాల్గొన్నాను. అమ్మగారు ఆ రోజు ఆహారము తీసికున్న వారి రోగాలన్నీ తగ్గి స్వస్థత పొందుతారని చెప్పారు. కూడిక అనంతరం ప్రేమ విందులో పాల్గొన్నాను. అప్పటినుండి ఇప్పటి వరకు దగ్గు రాలేదు. స్వస్థత కలుగజేసిన యేసయ్యకు ఎనలేని స్తోత్రములు.

నా కుమార్తె సువర్ణ బి.టెక్. చదివింది. సంవత్సరంనుండి ఉద్యోగం లేదు. దానివల్ల కొంచెం డిప్రెషన్‌కి లోనైంది. అప్పుడు నేను ప్రతి రోజు 500 దేవుని నామములు చదివి ప్రార్థించాను. దేవుడు కరుణించి పెద్ద కంపెనీలో ఉద్యోగమనుగ్రహించాడు. దేవుడు చేసిన అద్భుతానికి నేను ఏమి ఇచ్చినా రుణం తీరదు. దేవునికి స్తోత్రములు. మాకొరకు ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**12. సుకుమారి నల్లకుంట**: మాకు ముగ్గురు కుమారులు. మా పెద్దకుమారుడు రతన్ రాహుల్ ఖరగ్‌పూర్‌లోని ఐ.ఐ.టి.లో ఎం.టెక్. చదువుతున్నాడు. 2015 ఏప్రిల్‌కి చదువు పూర్తయి ఉద్యోగం రావాలి. కాని తను ఒక సబ్జక్టులో అనుత్తీర్ణుడవటం వల్ల ఒక సంవత్సరాన్ని నష్టపోవలసి వచ్చింది. ఆ పరిస్థితికి మేము, మా కుమారుడు ఎంతో క్రుంగిపోయాము. అతని తోటి వాళ్లంతా ఉత్తీర్ణులయ్యారు. అతన్ని కాలేజీకి పంపేముందు అమ్మగారితో ప్రార్థన చేయించడానికి వచ్చాము. అమ్మగారు మా కుమారుని చూసి, మేము పరిస్థితి చెప్పకముందే బాబు చాలా వేదనతో ఉన్నట్లు కనిపిస్తున్నాడు నీవు బాగా ప్రార్థన చేయాలని నాతో చెప్పారు. ప్రార్థించే పిల్లలతో సహవాసం చేయుమని బాబుకి చెప్పారు. సమస్త విషయాల్లో ఉన్నతునిగా చేయుమని, మంచి ఉద్యోగం వచ్చునట్లు ప్రార్థించారు. అమ్మగారు చెప్పినట్లు ప్రార్థనకి మించినది ఏదీలేదని విశ్వసించి బాబు కాలేజీకి వెళ్లేముందు మూడు రోజులు ఉపవాస ప్రార్థన చేసి దేవునికి అప్పగించాను. కాలములను, చట్టములను, పరిస్థితులను మార్చగల దేవుడు నా కుమారుని తప్పక లేవనెత్తుతాడని నమ్మాను. వెళ్లిన వారం రోజులకే - స్నేహితులతో మాట్లాడటం పూర్తిగా మానివేశానని, వారి ఫోను నెంబర్లన్నీ తుడిపి వేశానని చెప్పాడు. తర్వాత ఒక నెలకి సెలవులకు ఇంటికి వచ్చినప్పుడు ఎంతో ఆత్మవిశ్వాసంతో ఆరోగ్యంగా ఉన్న కుమారుణ్ణి చూసి ఆశ్చర్యపోయాను, అమితంగా ఆనందించాను. క్రుంగినవారిని లేవనెత్తే దేవుడు నా కుమారుని పరిస్థితిని మార్చివేశాడు. దేవునికి స్తోత్రములు.

2015, డిసెంబరులో తను ప్లేస్‌మెంట్స్‌కి హాజరు కావలసివుంది. ఇంతటి పోటీ ప్రపంచంలో ప్రతిభ ఉన్నవారికే ఉద్యోగాలొస్తున్న ఈ రోజుల్లో నా కుమారునికి నలభై వేల రూపాయల జీతంతో ఉద్యోగమొస్తుందా? అని మేము సందేహించాము. ఆయనను ఆశ్రయించినవారిని విడిచిపెట్టని దేవుడు (కీర్తనలు 9:10) మా కుమారునికి పుణెలోని సిటీ బ్యాంకులో సంవత్సరానికి 13 లక్షల జీతముతో ఉద్యోగమిచ్చాడు. ఇంటర్వ్యూకి సిద్ధపడే సమయంలో క్యాట్ పరీక్ష వ్రాయవలసి వచ్చింది. రెండు సంవత్సరాలు కోచింగ్ తీసికొని వ్రాసినా పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం చాలా కష్టం. ఇలా సిద్ధపడకుండా నేను పరీక్ష వ్రాయలేనన్నాడు. మేము మా కుమారుని తీసికొని వచ్చి ఉద్యోగం వచ్చిన సంగతి అమ్మగారికి చెబితే నా కుమారుని పై చేయి పెట్టి ప్రార్థన చేసి నీకు ఇంకా మంచి అవకాశం వస్తుందని చెప్పారు. క్యాట్ పరీక్షకొరకు ప్రార్థించారు. అయిష్టంగానే క్యాట్ పరీక్ష వ్రాశాడు. దేవుడు అద్భుతంగా 99.71 శాతంతో ఉత్తీర్ణతనిచ్చాడు. వడిగల జలములలో మార్గము కలుగజేయు దేవుడు (యెషయా 43:17) అత్యధికమైన మార్కులతో ఉన్నతమైన విద్యనభ్యసించడానికి చక్కని మార్గము కలుగజేశాడు. ఉద్యోగంలో చేర్చాలా? చదివించాలా? అనే సంధిగ్దంలో ఉన్నమాకు అన్నింటికంటె అత్యున్నతమైన టాప్ వన్ కాలేజి అయిన అహ్మదాబాదులోని ఐ.ఐ.ఎమ్. లో సీటు వచ్చేలా చేశాడు. ఇటు ఉన్నతమైన ఉద్యోగం అటు అత్యున్నతమైన విద్య ఈ రెండు ఆశీర్వాదాలు అనుభవించునట్లు కృప చూపాడు. తను రెండు సంవత్సరాలు ఉద్యోగం చేసి అడ్మిషన్ ఫర్ డిఫర్‌మెంట్ ప్రకారం రెండు సంవత్సరాల తర్వాత ఐ.ఐ.ఎమ్. లో చదివేటట్లు దేవుడు కృపజూపాడు.

పరిశోధింపజాలని మహా కార్యములు లెక్కింపలేని అద్భుత కార్యములు చేయు దేవుడు (యోబు 5:9) మా కుమారుని జీవితంలో మరో అద్భుతాన్ని చేశాడు. కేంద్ర ప్రభుత్వం ఖరగ్‌పూర్ ఐ.ఐ.టి. వారిని ఒక ప్రాజెక్టు చేయమని కోరింది. ఐ.ఐ.టి. వారు ముగ్గురు సభ్యులతో ఒక టీము ఏర్పాటు చేశారు. వారిలో మా కుమారుడు కూడా ఉన్నాడు. వారు "స్మార్ట్ సిటీస్ ఇన్ ఇండియా" అనే అంశంపై ప్రాజెక్టు పూర్తి చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపిస్తే వారు మెచ్చుకొని ఆ ప్రాజెక్టు కొరకు ఫండ్ విడుదల చేశారు. మా కుమారునియెడల అసాధారణ కృప చూపిన దేవునికి స్తోత్రములు మా కుమారునికొరకు ఎంతో ఆసక్తితో ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**13. పద్మ, రాంనగర్**: 30-12-2015 న నా అల్లుడు ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. మేము ఎన్నిప్రయత్నాలు చేసినా దొరకలేదు. ప్రార్థన చేశాము. మిస్సింగ్ కేసు పెట్టాము. 2016, ఫిబ్రవరిలో జరుగుతున్న సిలువ ధ్యానాలు లో పాల్గొని సిలువ ధ్యానాలు అవకముందే ఆచూకీ తెలియాలని ప్రార్థించాను. 19-3-2016 న ఎస్.ఐ. ఫోన్ చేసి మూడు ఫోను నెంబర్లిచ్చాడు. రెండు నెంబర్లు కలువలేదు. మూడో నెంబరు కలిసింది. అది మా అల్లుని స్నేహితునిది. అతను మా అల్లుని గురించిన వివరాలన్నీ చెప్పాడు. ఫ్రూట్ మార్కెట్‌లో పనిలో పెట్టానని చెప్పాడు. నా అల్లుడు ఎక్కడున్నాడో తెలిసినందున మేము ఆ చోటికి వెళ్లాము. మొదట కనిపించలేదు. తర్వాత అక్కడొకచోట నిలబడి కనిపించాడు. అతన్ని ఇంటికి తీసికొని వచ్చాము. క్షేమంగా అతన్ని ఇంటికి నడిపించిన దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**14. స్వర్ణలత, తిలక్ నగర్**: 2015, సెప్టెంబరులో నాకు పది రోజులు జ్వరం వచ్చింది. ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాను. నిలబడే ఓపిక లేదు. చాలా నీరసంగా ఉన్నాను. దగ్గు కూడా ఉంది. సంపూర్ణ రాత్రి ప్రార్థనలో ప్రార్థించాను. దేవుడు నన్ను పూర్తిగా స్వస్థపరచాడు. మరియు నా కుమార్తెకొరకు మదర్స్ ఫెలోషిప్, సంఘ కూడికల్లో ప్రార్థించుకున్నాను. ఇప్పుడు కాలేజిలో టాప్ 2 గా ఉంది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**15. రాహుల్**: నేను క్రైస్తవ కుటుంబమునుండే వచ్చాను. టీనేజిలో డ్రగ్స్‌కి బానిసనై ఆత్మీయంగా పతనమయ్యాను. నా తల్లిదండ్రులను దుఃఖపరచాను. నేను డ్రగ్స్ లేకుండా బ్రతకలేను. దాని నుండి బయటపడలేననుకున్నాను. ఆ వ్యసనంలోనే చనిపోతాననుకున్నాను. కాని నేను బ్రతికి ఉండి దేవునిలోనికి వచ్చానంటే అది కేవలం దేవుని కృప. నా తల్లిదండ్రులు ప్రతి నెల సంపూర్ణ రాత్రి ప్రార్థనకి వచ్చి ప్రార్థించేవారు. నేను నా వ్యసనాలకు ఇంట్లోని బంగారము, కారు, బైకు అన్నీ అమ్ముకున్నాను. నాకు ఆరునెలలు చికిత్స మరియు కౌన్సెలింగ్ ఇప్పించారు. వారు నన్ను బైబిల్ చదవమన్నారు. నాకు మరో అవకాశం లేక అయిష్టంగానే చదివాను కానీ దేవుడు నేను రియలైజ్ అయ్యేలా చేశాడు. దేవుడు నన్ను ఎన్నుకొని జీవించడానికి ఒక మంచి మార్గం చూపాడు. దేవుడు నన్ను రక్షించాడు.

**రాహుల్ తల్లి మాటల్లో**: 1998 వ సం॥ నుండి మేము యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాము. మా కుటుంబంలో నేను మొదట దేవుని తెలిసికున్నాను. నాకు క్రైస్తవ వివాహం జరిగింది. దేవుడు కుమారుడు రాహుల్‌ని అనుగ్రహించాడు. నేను అతన్ని దేవునికి సమర్పించుకొని అన్నీ నేర్పించాను. చిన్నప్పుడు బాగానే ఉన్నాడు. 9వ తరగతి నుండి చెడుమార్గంలో నడవడం ప్రారంభించాడు. అతనికి లేని చెడు అలవాటు లేదు. తనని తనే నష్టపరచుకున్నాడు. ఇంట్లోని వస్తువులన్నీ అమ్మేసినా క్షమించాను గాని ఆత్మనుకూడా పోగొట్టుకుంటే చాలా బాధ కలిగింది. ప్రతి సంపూర్ణ రాత్రి ప్రార్థనలో, తల్లుల సహవాసంలో ఎంతో భారంగా ప్రార్థించాము. ఆ ప్రార్థనల వల్ల అతనిలో మార్పు ప్రారంభమైంది. ఒక క్రిస్టియన్ రిహేబ్‌లో వేశాము. అమ్మగారి ప్రార్థనకూడా చాలా ఉంది. 2016 ఏప్రిల్ చివరిలో రిహేబ్‌నుండి వచ్చాడు. అతని వ్యసనాలన్నిటినుండి విడుదల పొంది చక్కగా ఉన్నాడు. దేవునికి స్తోత్రములు.

**16. మేరి, బోరబండ:** నాకు ఒక బాబు. బాబు పుట్టాక 26 సం॥లు పీరియడ్స్ రాలేదు. 2012, డిసెంబరులో అధిక రక్తస్రావం వల్ల హాస్పిటల్‌కి వెళ్తే పరీక్షించి చిన్న గడ్డ ఉంది. ఆపరేషన్ చెయ్యాలంటే నాకు సహాయంగా ఎవరూ లేరని ఆలస్యం చేశాను. 2014, అక్టోబరు నుండి నా ఆరోగ్యం క్షీణిస్తూ నా సమస్య పెద్దదయింది. హాస్పిటల్‌కి వెళ్తే పరీక్ష చేసి బయాప్సికి పంపాలి క్యాన్సర్ అవొచ్చు అన్నారు. బయాప్సి చేస్తే సర్వికల్ క్యాన్సర్ అని నిర్ధారణ అయింది. ఖర్చు పెట్టే స్థితిలో లేము. రెండు, మూడు హాస్పిటల్లు తిరిగాక దేవుని కృపనుబట్టి ఇ.ఎస్.ఐ. నుండి లెటర్ తెచ్చినప్పుడు ఎంతో ఖర్చుతో కూడిన వైద్యం ఒమేగా హాస్పిటల్లో ఉచితముగా చేశారు. నాకు క్యాన్సర్ అని తెలిసిన తర్వాత ఎంతో క్రుంగుదలలో ఉండి టి.వి. ఆన్ చేస్తే అమ్మగారి వాక్యం వస్తుంది. దానిద్వారా నేనెంతో ఆదరణ పొందాను.

2015 జనవరి నుండి కీమోథెరపి, రేడియేషన్ చికిత్సలు చేశారు. 27-7-2015 న క్యాన్సర్ ఆపరేషన్ జరిగింది. నేను పడక బట్టాను. నేను చనిపోక ముందే కుమారుని వివాహం చూడాలనుకుంటే మంచి సంబంధం కుదిరి 14-9-2015న వివాహం ఘనంగా జరిగింది. నా ఆపరేషన్‌కి ముందే దేవుడు మాకు కారు అనుగ్రహించాడు. దానిద్వారా నేను చికిత్స చేయించుకొనుటకు ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంది. తర్వాత కొంత కాలానికి నా ఆరోగ్య క్షీణతనుబట్టి ఏడుస్తూ ఆత్మహత్య తలంపులతో ఉన్నాను. అప్పుడు 5-2-2016 న అమ్మగారు టి.వి.లో దేవుని ఒక్క మాటతో క్యాన్సర్ వ్యాధి తొలగిపోతుంది. డిప్రెషన్ అనే మాట నీ నోటికి రానియ్యవద్దు. భయము, రోగము, చీకటినుండి విడుదల కలుగుతుంది. నా మాటలు వాటి కాలమందు నెరవేరును అని మాట్లాడుతున్నారు. దానిద్వారా నా ఆలోచనలు మార్చుకున్నాను. మరోసారి - భయపడవద్దు. నిన్ను విడువను, ఏ మాత్రమును ఎడబాయను అనే వాక్యంద్వారా బలపడ్డాను. దేవుడు తన వాక్యం నుండి - **"నేను చావను సజీవుడనై యెహోవాక్రియలు వివరించెదను. యెహోవా నన్ను కఠినముగా శిక్షించెను గాని ఆయన నన్ను మరణమునకు అప్పగింపలేదు."** - కీర్తనలు 118:17,18 అనే వాగ్దానం ద్వారా మాట్లాడాడు. దేవుడు నన్ను ఇప్పుడు సంపూర్ణంగా స్వస్థపరచాడు. సర్జరీ తర్వాత నేను మందులు కూడా వాడలేదు. దేవుడు తన కృపనుబట్టి నన్ను సజీవురాలిగా ఉంచాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి నిండు వందనములు.

**17. గున్నాల సరళాదేవి:** మేము మొదటినుండి చర్చికి వెళ్తాం కాని చాలా కష్టాల్లో యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాము. దేవుడు తన ప్రేమచేత మమ్మును ఇక్కడికి నడిపించాడు. నాకు హై షుగర్ ఉంది. మరియు ఫ్యాటి లివర్ వలన ఆపరేషన్ చేయాలని డాక్టర్స్ అన్నారు. దానికి రెండు లక్షలు ఖర్చవుతుంది. నా భర్తకి అప్పుడు కాంట్రాక్టులు లేవు. నాకు ఎన్నిసార్లు పరీక్షలు చేసినా 380+ అని షుగర్ రిపోర్టులో వస్తుంది. 400 దాటితే కోమాలోకి వెళ్తావు ఇంజెక్షన్ చేయించుకోమన్నారు. అమ్మగారు ప్రార్థన చేశాక ఫాస్టింగ్, పోస్ట్‌లంచ్ పరీక్షలలో నార్మల్ రిపోర్టులు వచ్చాయి. మరియు లివర్ ఫ్యాట్ లేదు, ఆపరేషన్ అవసరం లేదు అన్నారు. నాకూ నా భర్తకి ఇప్పుడు షుగర్ నార్మల్‌గా ఉంది. దేవుని కృపనుబట్టి నేనూ నా భర్త 15-1-2016 న బాప్తిస్మం పొందాము. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**18. రమ్య :** మేము యు.పి.ఎఫ్. సంఘ సభ్యులము. నేను, అమ్మ, నాన్న ఎప్పుడు అమ్మగారి దగ్గరికి వచ్చినా రమ్యకి బ్యాంకులో ఉద్యోగం వస్తుంది అని ప్రార్థించేవారు. దేవుడు సేవకులమాట రూఢి పరుస్తాడు అనే దానికి ఋజువుగా దేవుడు నాకు ఇండియన్ బ్యాంకులో ఉద్యోగం దయ చేశాడు. నేను ట్రైనింగుకొరకు వెళ్లేటప్పుడు అమ్మగారు నా తలపై చెయ్యిపెట్టి ప్రార్థించారు. జాయిన్ అయ్యేటప్పుడు ప్రోత్సాహపరచి పంపించారు. అమ్మగారి ప్రార్థన ఫలితంగా ఒక నెల ట్రైనింగు జయకరంగా పూర్తిచేశాను. గవర్నమెంటుకి సర్వీసు చేసేకన్నాముందు దేవునికి సేవ చేసేటట్లు అమ్మగారు నాకు సండేస్కూలులో పనిచేసే అవకాశం ఇచ్చారు. నేను యు.పి.ఎఫ్. ద్వారా దేవునినుండి సముద్రమంత విస్తారమైన మేళ్లు పొందాను. దేవునికి స్తోత్రములు. మా అభ్యున్నతికి నిరంతరం ప్రార్థిస్తున్న అమ్మగారికి నిండు వందనములు.

**19. ప్రియాంక :** మేము మా ఆంటి డా॥ జయ మనోరి ద్వారా యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాము. ఐదు సంవత్సరాలుగా యు.పి.యఫ్. కి వస్తున్నాము. మొదటిసారిగా మా నాన్న అనారోగ్యంతో ఉన్నప్పుడు ప్రార్థన సహాయం కొరకు వచ్చాము. అమ్మగారి ప్రార్థనల వల్ల స్వస్థత పొందాడు. మా చెల్లి - సివిల్స్ కొరకు, నా వివాహము కొరకు యు.పి.ఎఫ్.లో ప్రార్థన విన్నపం ఇస్తే ప్రార్థించారు. దేవుడు నాకు మంచి వివాహ సంబంధం దయచేశాడు. నా భర్త పేరు డా॥ మణిపాల్, జనరల్ సర్జనుగా ఉద్యోగం చేస్తున్నాడు. మా అమ్మ ప్రతిరోజు ఉదయాన్నే దేవుని ప్రార్థిస్తుంది. ఆమె ప్రార్థన వీరురాలు. అమ్మగారి ప్రార్థన మరియు యు.పి.ఎఫ్. సంఘ ప్రార్థనల వలన ఈ సంవత్సరం (2016) ఐ.ఎ.ఎస్. కి సెలక్టయ్యాను. దేవునికి స్తోత్రములు. ప్రార్థించిన అమ్మగారికి నిండు వందనములు.

**20. శశాంక :** గత ఆరు సంవత్సరాలుగా యు.పి.ఎఫ్. సంఘం ద్వారా ఎంతగానో ఆశీర్వదింపబడ్డాను. నేను 2014 వ సం॥లో ఐ.ఎ.ఎస్. కి ఎన్నికయ్యాను. ప్రతి పరీక్షకి ముందు అమ్మగారితో ప్రార్థన చేయించుకునేదాన్ని. అమ్మగారు ఉపవసించి నాకొరకు ఎంతగానో ప్రార్థించేవారు. ఆ ప్రార్థనల ఫలమే నా ఐ.ఎ.ఎస్. దేవునిపై ఎలా ఆధారపడాలో నాకు నేర్పిస్తూ నన్ను అమ్మగారు ఆత్మీయంగా నడిపించారు. మా కొరకు ఎంతగానో ప్రార్థించారు.

మా ఇంటిలో నేను, నా సహోదరి ప్రియాంక ఇద్దరము ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ కావడానికి దేవుడు తన కృపను చుపాడు. మా తల్లి యు.పి.ఎఫ్. సంఘములో జరుగుతున్న **"తల్లుల సహవాసము"**లో పాల్గొని ఒక తల్లి తన పిల్లల కొరకు ఎలా ప్రార్థించాలో, ఎలా ప్రయాసపడాలో నేర్చుకొని మా కొరకు ప్రార్థించింది, ప్రయాసపడింది. తను **"తల్లుల సహవాసానికి"** వెళ్ళడం అది మాకు ఆశీర్వాదముగా మారింది.

మనము దేవునిలో ఉంటే దేవుడు మనలను (జీవితాలను) చూసుకుంటాడు. మేము దేవుని మీదే ఎక్కువగా ఆధారపడ్డాము. దేవునిలో నిలిచియున్నాము మన తలాంతులను దేవుని కొరకు ఉపయోగించాలి. మేము 18,20 సం॥లుగా చర్చికి వెళ్తున్నాము గాని యు.పి.ఎఫ్. వంటి సంఘము దొరకలేదు. దేవునికొరకు ఎక్కువగా వాడబడతాను జీవిస్తాను. దేవుని మధ్య వుండాలని, దేవుని సేవించాలని నా ప్రార్థన. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.


**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును."** - యోహాను 14:14

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

అందరికీ ఆహ్వానము

**తేది : 29 జూన్ 2016 (బుధవారం)**
**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
- ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ప్రతి ఆదివారము **"సండే స్కూల్"** ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ప్రతి సోమవారము **"మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్"** సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ప్రతి సోమవారము **"తల్లి - కుమార్తెల సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ప్రతి మంగళవారము **"దేవుని వెయ్యి నామములు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ప్రతి మంగళ, బుధవారములలో **"బైబిల్ కాలేజి తరగతులు"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ప్రతి గురువారము **"ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"** సాయంత్రం 6.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల వరకు.
- ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** మ॥ 2.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు. **"యౌవన పురుషుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.**యు.పి.ఎఫ్. రాంనగర్‌లో**
- ప్రతి నెల రెండవ శనివారము **"ప్రత్యేక ఉపవాస ప్రార్థన"** ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు
  స్థలము:యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో.
- ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి ప్రార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- అవసరతల చొప్పున గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు జరుపబడును.

## పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జి అధనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **మీ హృదయము కలవరపడనియ్యకుడి (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మానములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆశీర్వాదమునకు రహస్యము విధేయత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవునికి ఇచ్చుటలో దీవెన (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - దిద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **జ్ఞానవంతురాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసురాలైన తల్లి (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుని యొద్దనుండి ఒక మాట (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రైస్తవ కుటుంబము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు - పరిశుద్ధత, పరిశుభ్రత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆయన సమస్తమును మనకు అనుగ్రహించును (సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **ఇది మొదలుకొని నేను మిమ్మును ఆశీర్వదించెదను. (డి.వి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III**<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV**<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V**<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI**<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII**<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VIII**<br>701-800 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 120/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.10/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు&హిందీ) | **వెల రూ. 10/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |

**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

## యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
## UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు: ____________________

Address
చిరునామా : ____________________

____________________

____________________ PIN : | | | | | | |

Your Church Name
మీ సంఘము పేరు : ____________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

Date : ............................................ Signature

---

ప్రార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్-20.**

**Ph : 040-27624030, 27624031**

**ప్రతి ఆదివారము**

**ఉదయకాల ఆరాధన**

ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

**సాయంకాల ఆరాధన**

**సా॥ 4 గం॥ల నుండి రాత్రి గం॥ 8.30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

---

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

# "జీవపు మాటలు"

**ఆరాధన** ఛానెల్‌లో
ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు

**రక్షణ** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు

**మెట్రో** ఛానెల్‌లో (హాత్‌వే నెం. 19)
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు
ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు

**కల్వరి** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు

**శుభవార్త** ఛానెల్‌లో
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు

**గాస్పెల్** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు

**సి.టి.ఎన్.** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 6.30 ని॥లకు

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి, మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20.**
**ఫోన్ : 040-27624030, 27624031**

***VISIT US AT :***
***Email : joycherian@hotmail.com,***
**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship, # 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn, Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**

Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with Win2PDF available at http://www.win2pdf.com.
The unregistered version of Win2PDF is for evaluation or non-commercial use only.
This page will not be added after purchasing Win2PDF.